4th ANNIVERSARY
సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యస్.మహేశ్వరరెడ్డి | శుక్రవారం 23 మే, 2025 | సంపుటి : 04 / సంచిక : 111/ పేజీలు : 8 / వెల : రూ.5/-


అరేబియా మహా సముద్రంలో అల్పపీడనం.. అతి భారీ వర్షాలు..



ఏపీఎస్ ఆర్టీసీలో 48వేల మంది ఉద్యోగులకు

# ఊరట

: కూటమి ప్రభుత్వం నిర్ణయం

**అమరావతి:** ఏపీఎస్ ఆర్టీసీలో 48 వేల మంది ఉద్యోగులకు ఊరట కల్పించేలా కూటమి ప్రభుత్వం చ ర్యలు చేపట్టింది. గత వైకాపా ప్రభుత్వం ఆర్టీసీలో నిలిపివేసిన 1/2019 సర్క్యులర్‌ను

2

## శ్రీశైలం, సాగర్ నుంచి... ఏపీకి 4 టీఎంసీలు.. తెలంగాణకు 10.26 టీఎంసీలు

వేసవి నీటి అవసరాల దృష్ట్యా శ్రీశైలం, సాగర్ నుంచి ఏపీకి 4 టీఎంసీలు, తెలంగాణకు 10.26 టీఎంసీలు విడుదల చేయనున్నారు.



తల్లికి వందనం పథకంపై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి..


# కీలక ప్రకటన

**సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా 'తల్లికి వందనం' పథకాన్ని అమలు చేయాలని సీఎం నిర్ణయం**

**పాఠశాలలు మొదలుపెట్టే రోజున 'తల్లికి వందనం' పథకం కింద ప్రతి విద్యార్థికి రూ.15వేలు అందిస్తాం**

- విద్యను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ పథకం రూపొందించారు
- విద్యార్థుల సంక్షేమం కోసం తల్లికి వందనం పథకం ప్రవేశపెట్టారు
- ఈ పథకం రాష్ట్రంలో విద్యావ్యవస్థలను బలోపేతం చేయడానికి ఎంతో కృషి చేస్తుంది
- నియోజకవర్గ అభివృద్ధికి ఎనిమిది తీర్మానాలను మంత్రి ఆనం ప్రతిపాదించారు
- సోమశిల డ్యాం మరమ్మతులకు రూ.175 కోట్లు కేటాయించిన ఘనత చంద్రబాబుదే
- ఆత్మకూరులో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రిని వందపడకల నుంచి 150 పడకలకు పెంచాం
- సోమశిలలో 30 పడకల ఆస్పత్రిని సీఎం చంద్రబాబు మంజూరు చేశారు
- చంద్రబాబు పాలనలో సూపర్ సిక్స్ పథకాలు అమలు కాబోతున్నాయని స్పష్టం
- శాశ్వత సభ్యత్వాల్లో రాష్ట్రంలో రెండోస్థానంలో ఆత్మకూరు నియోజకవర్గం నిలిచింది
- మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

టీడీపీ కార్యకర్తలకు అండగా ఆత్మకూరు నియోజకవర్గంలో మంత్రి నారా లోకేశ్ పాదయాత్ర కొనసాగిందని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చెప్పారు. ఆత్మకూరులో సీఎం చంద్రబాబు రెండుసార్లు పర్యటించి అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు.




..2వ పేజీలో

రావివలస ప్రజలు తమ ఆందోళనలు, ఆశలను వ్యక్తపరచడానికి ముందుకు వచ్చిన ఉత్సాహం తనను చాలా కదిలించిందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. తన క్యాంప్ ఆఫీస్ నుంచి ప్రత్యక్ష వీడియో కాన్ఫరెన్స్ ద్వారా, వారి ఆందోళనలు, సూచనలు, అభివృద్ధి అవసరాలను వినడానికి వారితో వ్యక్తిగతంగా సంభాషించే అవకాశం తనకు లభించిందని పవన్ కల్యాణ్ తెలిపారు.



గ్రామాలు అభివృద్ధిలో ఆదర్శంగా

# నిలవాలి

- మాటమంతి, భాగస్వామ్య గ్రామీణాభివృద్ధిలో ఒక నూతన యుగం
- సాంకేతికత ప్రపంచాన్ని ఒక ప్రపంచ గ్రామంగా ఏకం చేసింది
- ఇక్కడ క్షణాల్లో మైళ్ల దూరం చేరుకోవచ్చు
- సాంకేతికత ప్రపంచాన్ని ఒక ప్రపంచ గ్రామంగా ఏకం చేసింది
- గ్రామీణాభివృద్ధి శాఖ మాటమంతి అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది
- ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

..2వ పేజీలో

**అమరావతి:** గ్రామాలు అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆకాక్షించారు. మాటమంతి, భాగస్వామ్య గ్రామీణాభివృద్ధిలో ఒక నూతన యుగమని తెలిపారు. సాంకేతికత ప్రపంచాన్ని ఒక ప్రపంచ గ్రామంగా ఏకం చేసిందని, ఇక్కడ క్షణాల్లో మైళ్ల దూరం చేరుకోవచ్చని అన్నారు. గ్రామాల అభివృద్ధిలో పౌరులను ప్రత్యక్షంగా




## ఆఫ్ఘనిస్థాన్‌ను దువ్వుతూ బీజింగ్‌లో చర్చలు..

జిత్తులమారి కంట్రీల సరికొత్త డ్రామా..!

పీవోకేతో పాటు పాకిస్తాన్‌ను సైతం కంటికి రెప్పలా కాపాడుకోవాలి చైనా. పాకిస్తాన్ ముక్కలవుతుంటే.. డ్రాగన్ గుండె పగిలిపోతుంది. సపోజ్.. బలూచిస్తాన్ ఒక ప్రత్యేక దేశంగా ఏర్పడినా, పీవోకేను భారత్ స్వాధీనం చేసుకున్నా.. చైనా నిర్మిస్తున్న చైనా-పాకిస్తాన్ ఎకనమిక్ కారిడార్ మొత్తం ఆగిపోతుంది. బలూచ్‌లోని బంగారు గనుల నుంచి బంగారాన్ని, బొగ్గు-గ్యాస్ నిక్షేపాలను దోచుకునే ఛాన్స్ రాదు. అన్నిటికీ మించి.. గ్వాదర్ పోర్ట్‌ను చైనా వదిలేసుకోవాల్సి ఉంటుంది. సో, పాకిస్తాన్ చల్లగా ఉండడమే చైనాకు కావాల్సింది. ఈ సీపెక్ ప్రాజెక్టుకు ఆఫ్ఘనిస్తాన్ నుంచి కూడా ప్రమాదం ఏర్పడింది. అందుకే, ఉన్నట్టుండి తాలిబన్ లీడర్లను చైనాకు పిలిపించుకుని, మాట్లాడింది చైనా. ఇంతకీ.. ఏంటీ సీపెక్.. ఈ కథనంలో తెలుసుకోండి.. 'ఆల్‌ఫ్రెడ్ థయర్' అని ఓ చరిత్రకారుడున్నారు. ఆయనో గొప్ప మాట చెప్పారు. ఎవరైతే హిందూ మహాసముద్రంపై పట్టు సాధిస్తారో.. వాళ్ల చేతికి ఆసియా ఖండం మొత్తం చిక్కుతుంది అని. అక్షరాలా నిజం ఆ మాట. పాకిస్తాన్‌లో లక్షల కోట్ల రూపాయలతో చైనా ఓ కారిడార్‌ను నిర్మిస్తున్నా, ఆఫ్ఘనిస్తాన్‌ను దువ్వుతున్నా, శ్రీలంక, బంగ్లాదేశ్‌కు విచ్చలవిడిగా అప్పులిస్తున్నా.. వీటన్నింటికీ కారణం ఇదిగో ఈ హిందూ మహాసముద్రంపై పట్టు కోసమే. ఈ వ్యూహం వెనకున్న అసలు నిజాలేంటో చూద్దాం. హిందూ మహాసముద్రం పరిధిలో మూడు ఖండాలు, మొత్తం 28 దేశాలు ఉన్నాయి. ప్రపంచ జనాభాలో 35 శాతం ఇక్కడే ఉంది. అంతేకాదు.. ఆసియా పసిఫిక్ రీజియన్ నుంచి మిడిల్ ఈస్ట్ మీదుగా...

ఢిల్లీలో రెండురోజుల పాటు...

# సీఎం చంద్రబాబు పర్యటన

**శుక్ర, శనివారాల్లో పలువురు కేంద్రమంత్రులను ఢిల్లీలో కలవనున్న సీఎం**

- మౌలిక సదుపాయాలు, పునరుత్పాదక ఇంధనం, విద్యుత్, నీటి వనరుల నిర్వహణ
- కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయంపై దృష్టి సారించనున్నారు
- కేంద్ర హోం మంత్రి అమిత్ షా నిర్వహించే సమీక్షకు సీఎం చంద్రబాబు
- గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల్లో ఏపీకి సహకారం అందించాలని కోరనున్నారు

..2వ పేజీలో

ఏపీ సీఎం చంద్రబాబు ఢిల్లీలో రెండు రోజుల పాటు పర్యటించనున్నారు. ఈ మేరకు గురువారం నాడు గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. పలువురు కేంద్రమంత్రులతో ఏపీకి సంబంధించిన కీలక అంశాలపై సీఎం చంద్రబాబు చర్చించనున్నారు.

**ఢిల్లీ:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్నారు. శుక్ర, శనివారాల్లో పలువురు కేంద్రమంత్రులను ఢిల్లీలో కలవనున్నారు. ఇవాళ(మే22) సాయంత్రం ఢిల్లీకి ముఖ్యమంత్రి చంద్రబాబు బయలుదేరి వెళ్లారు. గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి వెళ్లారు. ఈరోజు రాత్రి 8గంటలకు ఢిల్లీకి చేరుకోనున్నారు. రేపు(మే23) రక్షణ, హోం, ఆర్థిక, జలశక్తి, ఎలక్ట్రానిక్స్ ఐటీ, శాస్త్ర సాంకేతిక, వినియోగదారుల వ్యవహారాల శాఖల మంత్రులతో సమావేశం కానున్నారు. మౌలిక సదుపాయాలు, పునరుత్పాదక ఇంధనం, విద్యుత్, నీటి వనరుల నిర్వహణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయంపై దృష్టి సారించనున్నారు. నూతన క్రిమినల్ చట్టాల అమలు తీరుతెన్నులపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా నిర్వహించే సమీక్షకు సీఎం చంద్రబాబు హాజరు కానున్నారు. రేపు(శుక్రవారం) ఉదయం 10గంటలకు పునరుత్పాదక ఇంధన శాఖా మంత్రి ప్రహ్లాద్ జోషితో సమావేశం అవుతారు. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల్లో ఏపీకి సహకారం అందించాలని కోరనున్నారు. ఉదయం 11 గంటలకు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సమావేశమవుతారు. BEL డిఫెన్స్ కాంప్లెక్స్, HAL-AMCA కార్యక్రమం, ఆంధ్రప్రదేశ్‌లో వ్యూహాత్మక రక్షణ, ఏరోస్పేస్ ప్రాజెక్టులపై చర్చించనున్నారు. మధ్యాహ్నం 12గంటలకు జలశక్తి శాఖా మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం చంద్రబాబు భేటీ అవుతారు.



సూర్య



# గ్రామాలు అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలి

**(మొదటిపేజి తరువాయి)** పాల్గొనేలా చేయడం, వారి సమస్యలను ప్రత్యక్షంగా అర్థం చేసుకునేలా ఏపీ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మాటమంతి అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించిందని గుర్తుచేశారు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ ఓ ట్వీట్ చేశారు. ఈ చొరవలో భాగంగా, ఈరోజు(మే22) తెల్లవారుజామున, శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గంలోని రావివలస గ్రామ నివాసితులను టెక్కలిలోని స్థానిక థియేటర్‌కు తీసుకువచ్చారని పవన్ కల్యాణ్ చెప్పారు. తన క్యాంప్ ఆఫీస్ నుంచి ప్రత్యక్ష వీడియో కాన్ఫరెన్స్ ద్వారా, వారి ఆందోళనలు, సూచనలు, అభివృద్ధి అవసరాలను వినడానికి వారితో వ్యక్తిగతంగా సంభాషించే అవకాశం తనకు లభించిందని అన్నారు. తక్షణమే పరిష్కరించగల సమస్యలను హాజరైన అధికారులతో సమన్వయంతో పరిష్కరించారని చెప్పుకొచ్చారు. ఎక్కువ



సమయం అవసరమయ్యే విషయాల కోసం, సమయపాలనతో సంబంధిత విభాగాలను చేపట్టాలని అభ్యర్థించారు. రావివలస ప్రజలు తమ ఆందోళనలు, ఆశలను వ్యక్తపరచడానికి ముందుకు వచ్చిన ఉత్సాహం తనను చాలా కదిలించిందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. వారు కేవలం మాట్లాడలేదు, వారి గ్రామ భవిష్యత్తును తమ చేతుల్లోకి తీసుకున్నారు, ఇది నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని చెప్పుకొచ్చారు. ఈ చొరవ కేవలం ఒక కార్యక్రమం కాదని, ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఊహించిన గ్రామీణ భారత్ మహోత్సవ్ 2025 దార్శనికతను సాకారం చేయడంలో ఇది ఒక ముందడుగు అని ఉద్ఘాటించారు. మంత్రి అచ్చెన్నాయుడు, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల అధికారులు రావివలస గ్రామ ప్రజలకు మద్దతుగా నిలిచారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు

## ఢిల్లీలో రెండురోజుల పాటు సీఎం చంద్రబాబు పర్యటన

**(మొదటిపేజి తరువాయి)** మధ్యాహ్నం 1 గంటకు చంద్రబాబును సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి డాక్టర్ జితేంద్రసింగ్ కలవనున్నారు. సాయంత్రం 3 గంటలకు ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమై పలు కీలక అంశాలపై చర్చిస్తారు. సాయంత్రం 4 గంటలకు కేంద్ర హోం మంత్రి అధ్యక్షతన కొత్త క్రిమినల్ చట్టాల అమలుపై సమీక్షకు హాజరుకానున్నారు. రాత్రి 9గంటలకు చంద్రబాబును కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కలవనున్నారు. 24వ తేదీన భారత్ మండపంలో జరిగే నీతి ఆయోగ్ పాలక మండలి సమావేశానికి సీఎం చంద్రబాబు, ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ హాజరుకానున్నారు.

## ఏపీఎస్ ఆర్టీసీలో 48వేల మంది ఉద్యోగులకు ఊరట

**(మొదటిపేజి తరువాయి)** పునరుద్ధరించాలని నిర్ణయించింది. 1/2019 సర్క్యులర్ అమలు కోసం ఇటీవల ఎన్‌ఎంయూ నేతృత్వంలో ఉద్యోగులు ఆందోళన చేపట్టారు. ప్రభుత్వ




ఆదేశం మేరకు ఎన్‌ఎంయూ నేతలతో ఆర్టీసీ యాజమాన్యం చర్చలు జరిపింది. ఉద్యోగులపై చిన్న తప్పిదాలకే పెద్ద శిక్షలు విధిస్తున్నారని నేతలు యాజమాన్యం దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన ఆర్టీసీ యాజమాన్యం.. 1/2019 సర్క్యులర్‌కు కట్టుబడి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని లిఖితపూర్వక ఆదేశాలు జారీ చేసింది. సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకునే ముందు 1/2019 సర్కులర్‌లోని అంశాలు పాటించాలని ఆదేశాల్లో పేర్కొంది. తాజా ఆదేశాలపై ఎన్‌ఎంయూ నేతలు హర్షం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు, రవాణాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఆర్టీసీ ఎండికి ఎన్‌ఎంయూ నేతలు ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం అన్ని బస్ డిపోల్లో గేట్ మీటింగ్‌లు నిర్వహించి సిబ్బందికి అవగాహన కల్పించాలని ఎన్‌ఎంయూ నిర్ణయించింది. ఉద్యోగ భద్రత కల్పించేలా ఇచ్చిన ఆదేశాలపై ప్రభుత్వానికి అభినందనలు తెలపాలని నేతలు నిర్ణయించారు.


## శ్రీశైలం, సాగర్ నుంచి ఏపీకి 4 టీఎంసీలు.. తెలంగాణకు 10.26 టీఎంసీలు

**వేసవి నీటి అవసరాల దృష్ట్యా శ్రీశైలం, సాగర్ నుంచి ఏపీకి 4 టీఎంసీలు, తెలంగాణకు 10.26 టీఎంసీలు విడుదల చేయనున్నారు.**




**హైదరాబాద్:** వేసవి నీటి అవసరాల దృష్ట్యా శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల నుంచి ఏపీకి 4 టీఎంసీలు, తెలంగాణకు 10.26 టీఎంసీలు విడుదల చేయనున్నారు. ఈ మేరకు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీశైలంలో 800 అడుగులు, సాగర్‌లో 505 అడుగుల వరకు నీటిని వినియోగించుకోవచ్చని పేర్కొంది. ఏపీ అవసరాల కోసం సాగర్ కుడి కాల్వ నుంచి రోజుకు 5,500 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని నిర్ణయించింది. శ్రీశైలంలో జులై నెలాఖరు వరకు 800 అడుగుల కనీస మట్టం కొనసాగించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

### ఎండాకాలం పోయినట్టే..!
## అరేబియా మహా సముద్రంలో అల్పపీడనం.. అతి భారీ వర్షాలు..



రుతుపవనాల రాక తర్వాత అరేబియా సముద్రంలో ఈ సీజన్‌లో తొలి అల్పపీడన ప్రాంతం ఏర్పడింది. ఉత్తర కర్ణాటక-గోవా తీరంలో తూర్పు-మధ్య అరేబియా సముద్రంపై అల్పపీడనం ఏర్పడింది. తరువాత ఉత్తర దిశగా కదులుతున్న అల్పపీడనం రాబోయే 36 గంటల్లో తీవ్ర అల్పపీడన ప్రాంతంగా బలపడే అవకాశం ఉందని కేంద్ర వాతావరణ శాఖ తెలిపింది. అరేబియా మహా సముద్రంలోని మిడిల్ ఈస్ట్, సౌత్ కొంకణ్ తీర ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడినట్లు భారత వాతావరణ విభాగం (ఐఎండీ) తాజాగా వెల్లడించింది. ఈ కారణంగా రానున్న 36 గంటల్లో కేరళ, కర్ణాటక, గోవాలో అతి భారీ వర్షాలు, తెలంగాణలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.

# తల్లికి వందనం పథకంపై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కీలక ప్రకటన

**సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా 'తల్లికి వందనం' పథకాన్ని అమలు చేయాలని సీఎం నిర్ణయం...విద్యను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ పథకం రూపొందించారు**

**విద్యార్థుల సంక్షేమం కోసం తల్లికి వందనం పథకం ప్రవేశపెట్టారు..ఈ పథకం రాష్ట్రంలో విద్యావ్యవస్థలను బలోపేతం చేయడానికి ఎంతో కృషి చేస్తుంది**

**పాఠశాలలు మొదలుపెట్టే రోజున 'తల్లికి వందనం' పథకం కింద ప్రతి విద్యార్థికి రూ.15వేలు అందిస్తాం..నియోజకవర్గ అభివృద్ధికి ఎనిమిది తీర్మానాలను మంత్రి ఆనం ప్రతిపాదించారు**


**సోమశిల డ్యాం మరమ్మతులకు రూ.175 కోట్లు కేటాయించిన ఘనత చంద్రబాబుదే...ఆత్మకూరులో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రిని వందపడకల నుంచి 150 పడకలకు పెంచాం**

**సోమశిలలో 30 పడకల ఆస్పత్రిని సీఎం చంద్రబాబు మంజూరు చేశారు,,,చంద్రబాబు పాలనలో సూపర్ సిక్స్ పథకాలు అమలు కాబోతున్నాయని స్పష్టం**

**శాశ్వత సభ్యత్వాల్లో రాష్ట్రంలో రెండోస్థానంలో ఆత్మకూరు నియోజకవర్గం నిలిచింది : మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**

**టీడీపీ కార్యకర్తలకు అండగా ఆత్మకూరు నియోజకవర్గంలో మంత్రి నారా లోకేశ్ పాదయాత్ర కొనసాగిందని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చెప్పారు. ఆత్మకూరులో సీఎం చంద్రబాబు రెండుసార్లు పర్యటించి అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు.**

**నెల్లూరు:** ఏపీ సార్వత్రిక ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వడివడిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు అమలు చేస్తున్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా 'తల్లికి వందనం' పథకాన్ని అమలు చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. విద్యను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ పథకం రూపొందించారు. విద్యార్థుల సంక్షేమం కోసం తల్లికి వందనం పథకం ప్రవేశపెట్టారు. ఈ పథకం రాష్ట్రంలో విద్యావ్యవస్థలను బలోపేతం చేయడానికి ఎంతో కృషి చేస్తుంది. ఈ క్రమంలో 'తల్లికి వందనం' పథకంపై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కీలక ప్రకటన చేశారు. పాఠశాలలు మొదలుపెట్టే రోజున 'తల్లికి వందనం' పథకం కింద ప్రతి విద్యార్థికి రూ.15వేలు అందిస్తామని ప్రకటించారు. ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసి చూపిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందని ఉద్ఘాటించారు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి. ఆత్మకూరులో ఇవాళ(గురువారం) మినీ మహానాడు నిర్వహించారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎనిమిది తీర్మానాలను మంత్రి ఆనం ప్రతిపాదించారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి




మాట్లాడారు. టీడీపీ కార్యకర్తలకు అండగా ఆత్మకూరు నియోజకవర్గంలో మంత్రి నారా లోకేశ్ పాదయాత్ర





కొనసాగిందని చెప్పారు. ఆత్మకూరులో సీఎం చంద్రబాబు రెండుసార్లు పర్యటించి అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. సోమశిల డ్యాం మరమ్మతులకు రూ.175 కోట్లు కేటాయించిన ఘనత చంద్రబాబుదేనని గుర్తుచేశారు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి . డ్యాం మెయింటెనెన్స్‌కి గ్రీసు కూడా ఇవ్వని స్థితిలో గత వైసీపీ పాలన సాగిందని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ధ్వజమెత్తారు. ఆత్మకూరులో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రిని వందపడకల నుంచి 150 పడకలకు పెంచామని చెప్పుకొచ్చారు. సోమశిలలో 30 పడకల ఆస్పత్రిని సీఎం చంద్రబాబు మంజూరు చేశారని గుర్తుచేశారు. చంద్రబాబు పాలనలో సూపర్ సిక్స్ పథకాలు అమలు కాబోతున్నాయని స్పష్టం చేశారు. గతంలో పదివేల సభ్యత్వాలు కూడా లేని పరిస్థితుల నుంచి ఈరోజు లక్ష 50 వేల సభ్యత్వాలు చేసి రాష్ట్రంలో మూడో స్థానంలో నెల్లూరు జిల్లా నిలిచిందని అన్నారు. శాశ్వత సభ్యత్వాల్లో రాష్ట్రంలో రెండోస్థానంలో ఆత్మకూరు నియోజకవర్గం నిలిచిందని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

**మంత్రి ఆనం అనుభవం ఉన్న నేత**
**: ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి**

టీడీపీ కోసం ప్రాణాలిచ్చే కార్యకర్తలే పార్టీకి బలమని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అనుభవం ఉన్న నేత అని కొనియాడారు. ఆత్మకూరులో రూ.450కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని తెలిపారు. సోమశిల ప్రాజెక్ట్, రోడ్లు, కాలువలు వంటి చాలా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఆత్మకూరుకు మరిన్ని నిధులు తీసుకురావడానికి తనవంతుగా కృషి చేస్తానని... అభివృద్ధి ఇలాగే కొనసాగాలని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోరారు.

# హైదరాబాద్ వాసులకు గుడ్ న్యూస్..

**నగరానికి కొత్తగా 2వేల ఎలక్ట్రిక్ బస్సులు కేటాయింపు!**

**హైదరాబాద్ నగర వాసులకు కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద 2,000 ఎలక్ట్రిక్ బస్సులను కేటాయించినట్లు కేంద్ర భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఇక కేంద్రం తాజా నిర్ణయంతో హైదరాబాద్‌లోని ప్రజా రవాణా వ్యవస్థ మెరుగుపడడంతో పాటు కాలుష్య నియంత్రణ, ప్రజల కష్టాలు కూడా తీరనున్నాయి.**

హైదరాబాద్ నగర వాసులకు కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద 2,000 ఎలక్ట్రిక్ బస్సులను కేటాయించినట్లు కేంద్ర భారీ పరిశ్రమల



మంత్రిత్వ శాఖ ప్రకటించింది. కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో హైదరాబాద్‌కు ఎలక్ట్రిక్ బస్సుల కేటాయింపుపై నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో ముఖ్యంగా తెలంగాణ, కర్ణాటక, ఢిల్లీ, గుజరాత్ రాష్ట్రాలకు బస్సుల కేటాయింపుపై దృష్టి సారించారు. ఈ పథకం కింద హైదరాబాద్‌తో పాటు బెంగళూరుకు 4,500, ఢిల్లీకి 2,800, అహ్మదాబాద్‌కు 1,000, సూరత్‌కు 600 ఎలక్ట్రిక్ బస్సులను అందజేయనున్నట్లు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కుమారస్వామి మాట్లాడుతూ, ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ ప్రస్తుతం సుస్థిర పట్టణ రవాణా దిశగా దృఢమైన అడుగులు వేస్తూ ముందుకు సాగుతోంది అన్నారు. బెంగళూరు నుంచి ఢిల్లీ వరకు, నగరాలు ప్రజా రవాణాను మరింత పరిశుభ్రంగా, సైకర్యవంతంగా మార్చేందుకు ఈవీ బస్సులను చురుకుగా స్వీకరిస్తున్నాయని అన్నారు. తాము ఎలక్ట్రిక్ బస్సులను కేటాయించడమే కాకుండా, కొత్త ఆవిష్కరణలు, పర్యావరణ పరిరక్షణతో భారత రవాణా వ్యవస్థ భవిష్యత్తును అద్భుతంగా తీర్చిదిద్దుతున్నామని ఆయన చెప్పుకొచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పీఎం ఈ-డ్రైవ్ హామీని నెరవేర్చేందుకు తాము కట్టుబడి ఉన్నామని కేంద్రమంత్రి తెలిపారు. పీఎం ఈ-డ్రైవ్ పథకం ద్వారా 2024 ఏప్రిల్ నుంచి 2026 మార్చి వరకు రూ.10,900 కోట్ల వ్యయంతో 14,028 ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తేవాలనే లక్ష్యాన్ని పెట్టుకున్నామని ఆయన తెలిపారు. పీఎం ఈ-డ్రైవ్ పథకం ప్రపంచంలోనే అతిపెద్ద జాతీయ ప్రయత్నాలలో ఒకటిగా నిలుస్తుందని ఆయన తెలిపారు. ఈ పథకం కింద కొనుగోలుదారులు డిమాండ్ ఇన్సెంటివ్‌ను పొందేందుకు ఈ-వోచర్లను కూడా మంత్రిత్వ శాఖ ప్రవేశపెట్టిందన్నారు. ఇవే కాకుండా పీఎం ఈ-డ్రైవ్ కింద ఈ-అంబులెన్స్‌లు, ఈ-ట్రక్కులను కూడా కేంద్ర అందుబాటులోకి తీసుకురానుందన్నారు. ఇందు కోసం రూ.500 కోట్లు కేటాయించినట్టు మంత్రి తెలిపారు.

## ఆ రోజే మంజూరు పత్రాలు.. రాజీవ్ యువవికాసం పథకం


**ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం అనేక కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఈ పథకాల అమలుకు బ్యాంకర్ల సహాయం అవసరమన్నారు భట్టి విక్రమార్క. బ్యాంకర్ల సమావేశంలో భట్టి విక్రమార్క ఏమన్నారు.. రాజీవ్ యువ వికాసం పథకంపై ఏం చెప్పారు..**



రాజీవ్ యువ వికాసం పథకానికి బ్యాంకర్లు సహకరించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు. హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి సమావేశంలో పాల్గొన్న భట్టి.. జూన్ 2వ తేదీన ఐదు లక్షల మంది యువతకు రాజీవ్ యువ వికాసం పథకం మంజూరు పత్రాలు పంపిణీ చేయాలనే లక్ష్యాన్ని చేరుకోవడంలో బ్యాంకర్ల తోడ్పాటు అవసరమన్నారు. ఐదు లక్షల యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రూ.6,250 కోట్లు సబ్సిడీతో ఈ పథకం అమలు చేస్తున్నట్టు తెలిపారు. ఐదు లక్షల మంది నిరుద్యోగ యువతకు రుణాలు అందించే లక్ష్యంతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేయనున్నట్లు వెల్లడించారు. జూన్ 2న రాజీవ్ యువ వికాసం రుణాల మంజూరు లేఖలు పంపిణీ చేయనున్నామని.. పథకం అమలును సమన్వయం చేయడానికి రాష్ట్ర స్థాయి నోడల్ అధికారిని నియమించాలని ఆయన బ్యాంకులను కోరారు. తెలంగాణలోని ప్రజా ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఇందులో ఉద్యానవన పంటలకు పెద్దపీట వేస్తున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. రైతుల రుణ భారాన్ని తగ్గించేందుకు రూ.21 వేల కోట్ల రూపాయల రైతు రుణమాఫీకి సంబంధించిన నిధులను ఇప్పటికే బ్యాంకుల్లో జమ చేశామని.. రైతు భరోసా ద్వారా రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్నామని తెలిపారు. అలాగే రైతు బీమా ప్రీమియం డబ్బులు ప్రభుత్వం కడుతుందని భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రాబోయే ఐదేళ్లలో మహిళా సంఘాలకు లక్షల కోట్లు వడ్డీ రహిత రుణాలుగా ఇస్తూ మానవ వనరుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ఏర్పాటు చేస్తున్నామని, పరిశ్రమల కోసం ట్రైనింగ్ అందిస్తున్నామని తెలిపారు. మూసీ నదిని పునర్జీవం చేయడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు, ఔటర్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రోడ్ మధ్య పారిశ్రామిక అభివృద్ధి కోసం వివిధ క్లస్టర్ల ఏర్పాట్లపై ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు భట్టి విక్రమార్క తెలిపారు.

## దసరాకు కొమురవెల్లి రైల్వే స్టేషన్ ప్రారంభం.. కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

అంతర్జాతీయ ప్రమాణాలు, అత్యాధునిక హంగులతో దేశవ్యాప్తంగా తీర్చిదిద్దిన 103 అమృత్ స్టేషన్లను ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ 103 రైల్వేస్టేషన్లలో హైదరాబాద్‌లోని బేగంపేట్‌తో పాటు కరీంనగర్, వరంగల్ రైల్వేస్టేషన్లతో పాటు ఏపీలోని సూళ్లూరుపేట రైల్వేస్టేషన్ ఉన్నాయి. అమృత్ స్టేషన్ల ప్రారంభోత్సవం సందర్భంగా బేగంపేట స్టేషన్‌లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడారు. అమృత్ భారత్ పథకం కింద రూ 26.55 కోట్ల వ్యయంతో బేగంపేట స్టేషన్‌ను కేంద్రం అభివృద్ధి చేసిందన్నారు. రూ.25.41 కోట్లతో ఓరుగల్లు రైల్వే స్టేషన్ పునరుద్ధరణ పనులు కేంద్రప్రభుత్వం చేపట్టిందని కిషన్ రెడ్డి అన్నారు. అటు రూ. 25.85 కోట్లతో కరీంనగర్ స్టేషన్ అభివృద్ధి చేసింది కేంద్రప్రభుత్వం. ఇక తిరుపతి జిల్లా సూళ్లూరుపేట రైల్వే స్టేషన్‌ను రూ. 15 కోట్ల వ్యయంతో అత్యాధునికంగా తీర్చిదిద్దింది కేంద్రం. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద పునరాభివృద్ధి చేసిన బేగంపేట రైల్వే స్టేషన్‌ను పూర్తిగా మహిళా ఉద్యోగులే నిర్వహించడం గర్వకారణమన్నారు కిషన్ రెడ్డి. భారతదేశ నారీ శక్తికి ఇది నిదర్శనమని చెప్పారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా రైల్వే వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. దేశంలో 1,300 కంటే ఎక్కువ రైల్వే స్టేషన్లను కేంద్రం ఏకకాలంలో పునరాభివృద్ధి చేస్తోందన్నారు కిషన్ రెడ్డి. తెలంగాణలో కూడా 40 రైల్వే స్టేషన్ల తీర్చిదిద్దుతున్నామన్నారు. 2026 నాటికి, ఈ స్టేషన్లు స్థానిక సంస్కృతి, వారసత్వాన్ని ప్రతిబింబించేలా అభివృద్ధి చేయబడతాయన్నారు. ఈ 40 స్టేషన్లతో పాటు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను రూ. 720 కోట్లతో అభివృద్ధి చేస్తామన్నారు.



# గర్బవతులకి అన్నదానం



**చిలమత్తూరు మే 22 సూర్య న్యూస్ :** అడ్వకేట్ గంగరాజు కుమారుడు రిత్విక్ చే, కుమార్తె ప్రగతీ పుట్టినరోజు సందర్బంగా మండల పరిధిలో నున్న శ్రీ సత్యసాయి సేవా సమితి ట్రస్ట్ వారి సేవా స్ఫూర్తితో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో గర్బవతులకు అన్నదాన కార్యక్రమంను గురువారం నిర్వహించడం జరిగింది, ఈ సందర్బంగా సత్యసాయి సేవ సమితి వారు సుదీర్ఘంగా గర్బవతులకు ప్రతి గురువారం అన్నదానం చేయడం గొప్ప విశయం అని కొనియడారు.. దాతలు మరింత ముందుకు వచ్చి సేవాకార్యక్రమానికి అండగా నిల్వలని సత్యసాయి సేవా సమితి నిర్వహకులు గిరిష్ బాబు, బ్రహ్మానందరెడ్డి, అన్నారు. అన్నదాన కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ జగన్నాథం, వైద్యులు రామక్రిష్ణ, కార్యదర్శి రామ్లునాయక్, అరవిందరెడ్డి, పాత్రికేయులు, మిత్రులు పాల్గొన్నారు.

## 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు

**గుంతకల్లు మే 22 సూర్య న్యూస్ :** శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక శ్రేయస్సును కాపాడుకోవడంలో యోగా యొక్క ప్రాముఖ్యతను ప్రోత్సహించడం ఈ వేడుక లక్ష్యం. ఈ






కార్యక్రమం వివిధ ఆసనాలు, ప్రాణాయామ పద్ధతులు మరియు ధ్యాన అభ్యాసాలపై ప్రారంభమైంది. ఒత్తిడిని నిర్వహించడం, వశ్యతను మెరుగుపరచడం మరియు మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో యోగా యొక్క లోతైన ప్రయోజనాల గురించి అవగాహన కల్పించడం ఈ సెషన్‌ల లక్ష్యం. యోగ చేయడం వల్ల మనిషికి ప్రశాంతత, మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చని డా. సాజిదా సుల్తానా అన్నారు. యోగాంధ్ర మే 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆమె అన్నారు. అందులో భాగంగా స్థానిక యూనాని ఆసుపత్రిలో వైద్యులు డా సాజిదా సుల్తానా మరియు ఏరియా ఆస్పత్రికి సూపరెంటెంట్ ఇంచార్జ్ డాక్టర్ అజేందర్ రావు యోగాంధ్ర పోస్టర్ ను విడుదల చేశారు. అలాగే యోగ శిక్షకురాలు శివ నాగమణి అసనాలను చేసి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వరనీరాజనం ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

**గాన గంధర్వుడు ఎస్పీ బాలు పేరుతో కళాపరిషత్ ఏర్పాటు అభినందనీయం**

**శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి**

**పల్నాడు /మాచర్ల మే 22 సూర్య న్యూస్ :** గాన గంధర్వుడు డాక్టర్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం 79 వ జయంతిని పురస్కరించుకొని జూన్ 1 వ తేదీన ఎస్పీ



బాలసుబ్రమణ్యం కళా పరిషత్ ఆధ్వర్యంలో మాచర్ల పట్టణం లోని మానుకొండ కళ్యాణ మండపం నందు రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో జరిగే తెలుగు సినిమా పాటల పోటీల "స్వరనీరాజనం ఆహ్వాన" పత్రికను స్థానిక శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి టిడిపి క్యాంప్ కార్యాలయంలో గురువారం నాడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్పీ బాలు పేరుతో కళాపరిషత్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కళా పరిషత్ పేరుతో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళా పరిషత్ అధ్యక్షులు కొత్త మాసు శ్రీరామమూర్తి, ప్రధాన కార్యదర్శి మాగులూరి రాంబాబు, కోశాధికారి పఠాన్ జాన్ ఖాన్, జాయింట్ సెక్రటరీ పులుసు శ్రీనివాస రెడ్డి, ఉపాధ్యక్షులు బాహాటం శేషగిరి రాజు, గట్ల కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ ముటుకుల కమలాసన్ అధ్యక్షతన నిర్వహించనున్నారు.

## యోగా తోనే సంపూర్ణ ఆరోగ్యము..

**మున్సిపల్ చైర్మన్**

**హిందూపురం మే 22సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన యోగాంధ్రాలో భాగంగా గురువారం హిందూపురం పట్టణంలోని పాండురంగ నగర్



నందు వెలసిన యోగా సెంటర్ లో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ యోగా మాసోత్సవ ప్రారంభ వేడుకలో పాల్గొన్న మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ మరియు మునిసిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు హాజరు అయినారు. ఈ



సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూయోగా తోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం అని అన్నారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్య దృష్ట్యా గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు నేటి నుండి అంతర్జాతీయ యోగా డే జూన్ 21 వరకు అందరూ తప్పకుండా యోగా చేయాలని పిలుపునిచ్చారు. యోగా అనేది ఆరోగ్య కరమైన శక్తిని పుంజుకునే ఆనందకరమైన అనుభూతినిచ్చేది, ఇది సులభమైన మరియు కష్టతరమైన శ్వాసప్రక్రియతో కూడుకున్నటువంటి ప్రక్రియ. దీనిద్వారా శారీరక , మానసిక సమతౌల్యం ఏర్పడుతుంది. ఇందులో యోగాసనాలు, శ్వాసప్రక్రియ, యోగాకి సంబంధించిన జ్ఞానము, ధ్యానము పొందు పరిచబడి ఉంటాయి. ప్రతి రోజు యోగా చేసేవారి జీవన విధానములో ఎన్నో గొప్ప మార్పులు చోటుచేసుకుంటాయి. దీర్ఘకాలికమైన అనారోగ్యాల నుండి బయట పడుతారు. ఆతురత తగ్గి, ఓర్పు పెరిగి, కుశల బుద్ధి కలిగి, పరిపూర్ణ ఆరోగ్యాన్ని పొందుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యోగా సెంటర్ సెక్రటరీ బద్రీనారాయణ, జాయింట్ సెక్రటరీ, మహేంద్ర, బాలాజీ, పీడీ లోక్‌నాథ్,దేవాంగం శంకరప్ప,మునిసిపల్ అధికారులు మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్‌లో విజయం సాధించిన మన వీర సైనికులకు

# అభినందనలు తెలిపిన నాయుడుపేట రోటరీ క్లబ్

**తిరుపతి/ నాయుడుపేట మే 22సూర్య న్యూస్ :** జిల్లాలోని నాయుడుపేట లో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ పసల జయ రాజ్ గోపాల్ అధ్యక్షతన రోటరీ క్లబ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పెహల్గం లో ఉగ్రవాదుల దాడిలో అసువులు బాసిన అమాయకులైన మన పౌరులకు నివాళులు అర్పించడమైనది. ఆపరేషన్ సింధూర్ లో విజయం సాధించిన మన వీర సైనికులకు అభినందనలు తెలియజేయడమైనది. అలాగే ఈ ఆపరేషన్ లో అమరులైన మన జవాన్ లకు జోహార్లు అర్పించడమైనది. అదేవిధంగా భవిష్యత్తులో నాయుడుపేట జరగబోయే కార్యక్రమంలో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ జయరాజ్ గోపాల్, సెక్రెటరీ రామమోహన్, ప్రెసిడెంట్ ఎలెక్ట్ నాగురయ్య, సెక్రెటరీ ఎలెక్ట్ బట్టా సుబ్రమణ్యం,మునగాల కృష్ణారావు, చంద్రశేఖర్ మరియు రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



**సాగునీరు ఇస్తామన్న కూటమి ప్రభుత్వం తక్షణమే హామీని**


# నిలబెట్టుకోవాలి

**తక్షణమే కాలువలు ఏర్పాటు చేసి సాగునీరు ఇవ్వాలి**

**మినీ మహానాడులో జయ నాగేశ్వర్ రెడ్డి స్లూయిజ్ ఏర్పాటు చేస్తామన్న ప్రకటన హర్షదాయకం**

**రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోటకొండ సూరి**

**దేవనకొండ మే 22సూర్య న్యూస్ :** మండలంలో హంద్రీనీవాకు గుండ్లకొండ దగ్గర స్లూయిజ్ ఏర్పాటు చేసి కోటకొండ వరకు కాలువలుతొవ్వి మిగతా గ్రామాలకు సాగునీరు



ఇస్తామని తెలుగుదేశం పార్టీ మినీ మహానాడులో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి ఆలూరు ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ ఇచ్చిన హామీని ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఏపీ రైతు సంఘం మండల కమిటీ తరఫున అభినందిస్తున్నాము అని గురువారం విలేకరుల సమక్షంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోటకొండ సూరి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతం కరువుకు నిలయమైనది పాలకుల నిర్లక్ష్యం వల్ల ఈ ప్రాంతానికి నిత్యం అన్యాయం జరుగుతుందని ఈ ప్రాంతానికి సాగునీరు అందించాలి అని ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో గత సంవత్సరం పాదయాత్ర చేసి అనంతరం తాసిల్దార్ కార్యాలయం ఆందోళనలు చేయడం జరిగినది అదేవిధంగా 36 గంటల నిరవధిక దీక్షలు కూడా చేయడం జరిగిందని ఆయన తెలిపారు హంద్రీనీవాకు గుండ్లకొండ దగ్గర స్లోయిస్ ఏర్పాటు చేసి గుండ్లకొండ గుడిమరాళ్ల బంటుపల్లి చెల్లెలి చలిమెల బేతపల్లి బండపల్లి కోటకొండ పొలాలకు సాగునీరు అందించాలి అదేవిధంగా గుండ్లకొండ భానుకుంట చెరువు గుడిమరాళ్ల నిమ్మల బండ చెరువు తుమ్మలచెరువు బంటుపల్లి అనుకుంటా చెరువు చెల్లెలిచెలిమెల చెరువు బండపల్లి చెరువు కోటకొండ చిన్నోని చెరువు మాచాపురం పెద్ద చెరువు హంద్రీనీవా ద్వారా నింపాలి దీనికి అవసరమైన నిధులు ఇచ్చి పూర్తి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు సాగునీరు ఈ ప్రాంతానికి రావాలంటే రాజకీయాలకు అతీతంగా రైతులందరినీ ఐక్యం చేసి పోరాడాల్సిన అవసరం ఉన్నది అని తెలిపారు తెలుగుదేశం పార్టీ మినీ మహానాడులో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి ఆలూర్ ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు ఇచ్చిన హామీని నిలబెట్టుకొని తక్షణమే కాలువలు ఏర్పాటు చేసి సాగునీరు అందించి చెరువులకు నీళ్లు నింపి ఇచ్చిన హామీని చెప్పిన మాటలు నిలబెట్టుకోవాలని రైతు సంఘం సూరి మాట్లాడడం జరిగింది.

## ఘనంగా హనుమాన్ జయంతి


**మహానంది మే 22 సూర్య న్యూస్:** మండలం లో పలు ఆంజనేయ స్వామి ఆలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పంచ ముఖి ఆంజనేయ స్వామి ఆలయంలో వైభవంగా వేడుకలు జరిగాయి. మహానంది దేవస్థానం



కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ, అర్చకులు స్వామి వారికి ఉదయం విశేష అభిషేక పూజలతోపాటు పంచకుండాత్మక హనుమాత్ కవచహవనం పూజలు, యజ్ఞాలను నిర్వహించారు. ఆర్ఎస్ గాజులపల్లె సమీపంలోని పంచముఖ ఆంజనేయ స్వామి కి నిర్మలాదేవి , మస్తాన్ రావు ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. తిమ్మాపురం గ్రామం అర్చకులు రెంటచింతల రఘు కుమార్ ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామికి విశేష పూజలు అభిషేకాలు నిర్వహించి పానాకం ,వడపప్పు భక్తులకు పంచారు. ఈ పూజలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ మధు, మల్లయ్య, పాశం శ్రీనివాసులు, గొల్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్రిమెంట్ ప్రకారం మమ్మల్ని కొనసాగించండి

**పామిడి మే 22 సూర్య న్యూస్ :** జూన్ ఒకటో తారీకు నుండి స్టోర్ బియ్యం గతంలో వాహనాల ద్వారా ఇంటింటికి వెళ్లి సరఫరా చేస్తున్న సంగతి తెలిసినదే ఈ వాహనాలు



ఉండటం వలన ప్రభుత్వానికి అధిక నష్టం వాటిల్లుతుందని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఒకటో తారీకు నుంచి వాహనాలు ద్వారా బియ్యం సరఫరా చేయకుండా స్టోర్ దగ్గర సరఫరా చేయాలని ఆదేశాలు జారీ చేశారు అందులో భాగంగానే మండలంలో తాసిల్దార్ శ్రీధర్ మూర్తికి గురువారం ఆటో డ్రైవర్లు వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాకు ఇంకా 20 నెలలు అగ్రిమెంటు ఉంది ఇప్పటికిప్పుడు మమ్ములను కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా తొలగిస్తే మా జీవితాలు రోడ్డున పడతాము ప్రభుత్వం మాపై దయవుంచి మాకు 20 నెలల అగ్రిమెంట్ ప్రకారం కొనసాగించి ఉద్యోగ భద్రత కల్పించేలా చూడాలని తాసిల్దార్ వినిత పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బషీర్ తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం మండలంలో విచ్చలివిడిగా...

# గంజాయి వాడకం

**బానిసలై...! పెడదారి పడుతున్న యువత..!...కట్టడి చేయలేకపోతున్నాం బాబు అంటూ...!**

**లబో.. దిబో.. మంటున్న యువత తల్లిదండ్రులు...!**

**మహబూబాబాద్ మే 22 సూర్య న్యూస్:** పల్లలకు అతిగారాబంగా కంటే, క్రమశిక్షణ ముఖ్యం.అవి లోపిస్తే యువత హద్దు మీరి ప్రవర్తిస్తారు. అతి గారాబం యువత తల్లితండ్రుల ప్రాణాల మీదకు కొన్ని కొన్ని సందర్భాల్లో ప్రాణ సంకటాలు తీసుకొని వస్తుంటాయి. మత్తు పదార్థాలకు అలవాటై యువత వారి తల్లిదండ్రులను లెక్కచేయకుండా ఇల్లు, వళ్ళు గుల్ల చేసుకుంటున్నారు. వాటిని నియంత్రించడం ప్రభుత్వాలు, చైతన్యవంతులు, అధికారులు అనేక చర్యలు తీసుకుంటున్న ఫలితం అంతంత మాత్రం గాని ఉంటుంది అన్నది నిజం. వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని గంధంపల్లి-కొత్తపేట పంచాయతీ పరిధిలో కోటగడ్డ చుట్టుపక్క పరిసర గ్రామాలలో 50 నుండి 100 మంది యువత నిత్యం గాంజా మత్తులో ఉంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఉదయం లేవగానే మత్తుకు బానిస అయిన యువత జాను సేవిస్తూ ఇంటి వద్ద ఉన్న తల్లిదండ్రులను బెదిరిస్తూ, వారి వద్ద నుండి బలవంతంగానైనా, వారిపై దాడి చేస్తూ, డబ్బులు ఇవ్వకుండా ఉంటే బూతు తిడుతు వారి నుండీ డబ్బులను లాగేసుకుంటున్నారు. కొంతమంది గాంజా వ్యాపారులు యువతను ఆకర్షించి మత్తు పదార్థాలకు అలవాటు చేసి వారి నుండి. అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ ఈ గాంజా వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా గంధంపల్లి కొత్తపేట పరిసర గ్రామాలలో విస్తరిస్తున్నారు. మత్తుకు బానిసలైన యువత దాని నుండి తేరుకోకపోవడంతో తల్లిదండ్రులపై భారం పడుతూన్నట్లు సమాచారం. దీనిని ఎక్కడ బయట పెడితే మా పిల్లల భవిష్యత్తు ఆగమవుతుందో అని కొట్టుమిట్టాడుతూ ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక తల్లిదండ్రులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణ ప్రాంతాల నుండి గంధంపల్లి-కొత్తపేటకు గాంజా సప్లై చేసే



కొంత మంది కార్ డ్రైవర్స్ ఈ వ్యవహారం నడిపిస్తున్నట్లు యువత తల్లిదండ్రులు బహిరంగంగానే చర్చించుకోవడం కోసమెరుపు.

**నిఘా వ్యవస్థలపై నీలి నీడలు..!**

అక్రమ గాంజా వ్యాపారం నిర్వహించే వారిని పసిగట్టి పట్టుకోవలసిన అధికారులే మౌనం వహించడం వల్ల పెద్ద ఎత్తున యువత గాంజా మత్తులో ఉంటున్నట్లు తెలుస్తుంది. గాంజాను ఇతర ప్రాంతాల నుండి రవాణా చేసే వారిని అడపాదడపా పట్టుకున్నట్లు అధికారులు చెబుతున్న అంత పగడ్బందీగా గంజాని అరికట్టలేకపోతున్నట్లు తెలుస్తుంది. నిఘా వ్యవస్థ లోపాల వల్లనే గాంజా అక్రమ వ్యాపారం గంధంపల్లీ- కొత్తపేటలో జోరుగా సాగుతున్నట్లు జనాలు చర్చించుకుంటున్నారు.

**గాంజా మత్తును అరికట్టేందుకు..అధికారులు చర్యలు శూన్యం...?**

యువత పెడదారి పట్టకుండా అధికారులు, ప్రభుత్వాలు గంజాయి నివారణకు గ్రామాలలో అవగాహన సదస్సులు,



సమావేశాలు నిర్వహించాల్సి ఉండగా, ఎక్కడ కూడా అవి నిర్వహించడం లేదని ఆరోపణలు ఉన్నాయి. ఆబా?రీ, పోలీస్ అధికారులు నిత్యం ప్రజా క్షేత్రంలో ఏమి జరుగుతుందో తెలుసుకునే తీరిక లేకుండా ఉన్నారనే ఆరోపణలు ఉన్నాయి. గాంజా మత్తు నుండి యువత చిత్తుకాకముందే దీనిపై నిఘా వ్యవస్థను అప్రమత్తం చేసుకొని గాంజా ఎక్కడి నుంచి వస్తుంది, ఎవరు సప్లై చేస్తున్నారు, అనే విషయాలపై ముమ్మర దర్యాప్తు చేసి అరికట్టవలసిన అధికారులు మౌనం వహిస్తున్నారు. యువత మత్తులో ఉండటంతో గతంతో పోలిస్తే నేడు అధిక నేరాలు యువతతోనే జరుగుతున్నాయి. దీనితో బాధిత కుటుంబాలు అనేక ఇబ్బందులు పడుతూ విల విలాడుతున్నాయి. ఇప్పటికైనా గాంజా మత్తు పదార్థాలను సప్లై చేసే వారిని గుర్తించి కట్టడి చేయాలని, వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని, గ్రామాలకు గాంజా రవాణా కాకుండా చూడాలని పలువురు వేడుకుంటున్నారు.

సూర్య
శుక్రవారం 23 మే, 2025

## 270 కోట్లతో విద్యుత్ శాఖలో
# ఆధునీకరణ పనులు

ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్

**చింతలపూడి మే 22 సూర్య న్యూస్** చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ఆధ్వర్యంలో మీ సమస్య ఎమా పరిష్కారం అనే శీర్షికన జిల్లా విద్యుత్ శాఖ అధికారులతో





మరియు వినియోగదారులతో ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజ వర్గంలోని నాలుగు మండలాలు చెందిన రైతు సోదరులు గృహ వినియోగదారులు పాల్గొని శాఖ పరంగా వారి ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసు కువచ్చారు. దానిపై శాసనసభ్యులు పరిష్కారం చేసి సమస్యను పరిష్కరించాల్సిందిగా విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. అధికారులు ప్రజలతో సత్సంబంధాలు , సరైన భావవ్యక్తీకరణ కలిగి నమ్రతతో మేలగాలని రోషన్ కుమార్ సూచించారు. పట్టణంలో మరియు గ్రామీణ ప్రాంతంలో వినియోగదారుల సమస్యలను నమోదు చేయడానికి తప్పనిసరిగా రిజిస్టర్లు ఏర్పాటు చేయాల్సిందిగా సూచించారు. 270 కోట్లలో ఎంతో ఆర్డిఎస్ఎస్ పథకం కింద గ్రామీణ మరియు పట్టణ ప్రాంతంలో 24 గంటలు విద్యుత్ సరఫరా 9 గంటల పాటు వ్యవసాయానికి విద్యుత్తు అందించే లక్ష్యంతో యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతున్నట్టు ఎమ్మెల్యే అన్నారు. గడిచిన రెండు దశాబ్దాల కాలంలో ఈ విధంగా అధికారులతో ప్రజలతో మమేకమై ప్రజల ముందు వారి సమస్యలను సత్వర పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యేగా రోషన్ కుమార్ చరిత్రలో నిలిచిచారని పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు, కార్యకర్తలు,విద్యుత్ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీతోనే...
# అభివృద్ధి సాధ్యం

టిడిపి సీనియర్ నాయకులు

**హొళగుంద మే 22 సూర్య న్యూస్:** తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని టిడిపి మండల సీనియర్ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా తెదేపా సీనియర్ నాయకులు




మాట్లాడుతూ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెప్పిన మాట ప్రకారంగా అవ్వ, తాతలకు 3000 నుంచి ఏకంగా 4000 పెంచిన ఘనత సీఎం చంద్రబాబు అని అన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు మరియు రేపటి నెలలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ కింద రైతులకు సంక్షేమ పథకాలు అందించడానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా పనిచేస్తుందన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదనీ, కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే పేదలకు దృష్టిలో పెట్టుకొని రేషన్ కార్డ్ మరియు ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు పట్టాలు, సచివాలయంలో ఆన్లైన్ ఎక్కించుకొవాలన్నారు. కొంతమంది వైసీపీ కార్యకర్తలు ఇంటింటికి తిరిగి రేషన్ కార్డు ఇల్లు పట్టాలు మేము చేపిస్తామని డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిసిందనీ,వారి మాయ మాటలు నమ్మి మోసపోకుండా,ఎవ్వరికి కూడా లంచం ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు .ఎవరైనా సరే ఇలాంటి పని చేస్తే కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా వ్యవహారం చేస్తే వాళ్లపై తగిన చర్యలు పార్టీ పరంగా ఉంటాయని అన్నారు .ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఎస్ పంపాపతి ,కె.జాకీర్ , బి.అబ్దుల్ సుభాన్,ఎర్రిస్వామి, మోయిన్,దిడ్డివెంకటేష్, తిప్పన్న, కే.మంజు,తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా హనుమాన్
# జయంతి వేడుకలు

**రాయదుర్గం మే 22 సూర్య న్యూస్:** హనుమాన్ జయంతి సందర్భంగా రాయదుర్గం పట్టణంలోని పాత బస్టాండ్ బజరంగీ హనుమన్ సర్కిల్ ఎదురుగా ఉన్న ఆంజనేయ



స్వామికి అభిషేకం, సింధూ రాభిషేకం, ఆకుపూజ, విశేషా లంకరణలు, సామూహిక హనుమాన్ ఛాలీసా పారాయ ణం, భజనలు, తదనంతరం వక్తలచే హనుమాన్ జయంతి విశిష్టతపై ధార్మిక ప్రవచనాలు వినిపించారు.ప్రత్యేక పూజలు



చేయడం జరిగింది. తరువాత స్వామివారిని దర్శనం చేసుకొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు ఇవ్వడం జరిగింది. విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షులు దేవిరెడ్డి పల్లి రాజేష్, మాట్లా డుతూ హనుమాన్ జయంతి సందర్భంగా ఆంజనేయ స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.హిందువుల ఐక్యతకు,సమైక్యతకు నిదర్శనంగా హనుమాన్ జయంతి నిలుస్తుందని,శ్రీరాముడి బంటు హనుమాన్ ఆశీస్సులు అందరికీ కలగాలని,ఆంజనేయ స్వామి కరుణా కటాక్షాలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ప్రతి గ్రామంలో ఆంజనేయుడు ఉంటాడని ఆంజనేయస్వామి ఉన్న గ్రామం సుఖశాంతులతో ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు దేవిరెడ్డిపల్లి రాజేష్,కార్యదర్శి మద్దిలేటి సత్యనారాయణ, కోశాధికారి మాదుగొండే మల్లికార్జున, మటమందిర్ ప్రముఖ పేర్మి శ్రీనివాసులు,హిందూ సనాతన సేవా సమితి అధ్యక్షులు ఎం నాగరాజు,అర్చకులు ఆనంద్, పాల్గొన్నారు.

# డేంజర్‌గా మోత మోగుతుంది..!

### శృతి మించుతున్న డీజే శబ్దాలు ..వణుకుతున్న గుండెలు ...గుండె, మెదడులపై తీవ్ర ప్రభావం చూపుతాయని హెచ్చరిస్తున్న ఆరోగ్య నిపుణులు

### నిర్ణీత పరిధి దాటకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్

**ఎన్టీఆర్ బ్యూరో మే 22 సూర్య న్యూస్** జిల్లా లోని పెళ్లిళ్ల సీజ ను కావడంతో అధిక డిసిబుల్ డిజె సిస్టం ప్రజలకు ప్రధాన సమస్యగా మారుతుంది.పగలు,రాత్రి అనే తేడా లేకుండా ఎటువంటి ఫంక్షనైనా డీజే సిస్టం పెట్టడం ప్రస్తుతం సాంప్రదాయంగా మారిన పరిస్థితులు నెలకొన్నాయి.ఇక్కడ వరకు పరవాలేదు అయితే డీజే శబ్దాలు స్మృతిమించుతూ యమ డేంజర్ గా గుండెలు వణికేలా మోత మోగుతుండడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. శబ్ద తరంగాలు 55 డేసిబుల్ దాటకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, 75 డిసిబుల్ దాటితే ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని నిపుణులు సూచిస్తున్న పరిస్థితులు ఉన్నాయి. అయితే నిర్వాహకులు ఇవేమీ పట్టించుకోకుండా అడిగేవాడే లేదు కదా అని ఇష్టానుసారంగా వ్యవహరించుతూ తమ డీజేలకే అధిక శబ్దం వస్తుందనే పేరు రావాలని 100 దాటిన డేసిబుల్ శబ్దాలతో కూడా డీజేలు నిర్వహిస్తుండడం ప్రస్తుతం ఆందోళన కలిగించే అంశం. 90 డేసిబుల్ శబ్ద తరంగాలు



దాటితే చెవిలో సూక్ష్మ నాడులు దెబ్బతిని వినికిడి శక్తి కోల్పోయే ప్రమాదం ఉందని ఈ. ఎన్.టి వైద్యులు హెచ్చరిస్తున్నారు. అదేవిధంగా హృదయము,మెదడులపై కూడా శ్రుతిమించిన శబ్ద తరంగాలు ప్రభావం చూపుతాయని హృదయ స్పందన పెరుగుదల,అధిక రక్తపోటు, గుండెపై ఒత్తిడి స్థాయిలు పెరిగి కొంతమందిలో పరిస్థితి విషమంగా మారే ప్రమాదం పొంచి ఉందని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. అయినప్పటికీ ఎటువంటి పెర్మిషన్స్ లేకుండా రాత్రిపూట నిద్రిస్తున్న సమయాలలో కూడా డీజేలు నిర్వహిస్తున్న పరిస్థితులు నెలకొన్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యం గా చిన్నారులు, వృద్ధులు, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడే వారు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటు న్నారు. అధికారులు ఈ సమస్యలపై దృష్టి సారించి, డీజే శబ్దాలు శృతిమించకుండా నిర్ణీత స్థాయిలో ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా
# ఎల్లిపోగుల ఆనంద్

**గుంతకల్లు మే 22 సూర్య న్యూస్ :** స్థానిక గుంతకల్లు పట్టణం ఎమ్మార్పీఎస్ ఆఫీసు నందు సీనియర్ నాయకులు నర్సింహులు మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ




నూతన అధ్యక్షులను అలాగే పట్టణ మండల అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి అనంతపురం జిల్లా అధ్యక్షులు హరి ,గోపాల్ విచ్చేసి మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆదేశాలు మేరకు గుంతకల్లు నియోజకవర్గం అధ్యక్షులను పట్టణ, మండల అధ్యక్షులను ఎన్నుకోవడం జరుగుతుందని మరి రాబోయే కాలంలో ఎమ్మార్పీఎస్ ని బలోపేతం చేయడానికి ఈ నూతన కమిటీలు ఉత్సాహంగా పనిచేయాలని సూచించారు. గుంతకల్లు నియోజకవర్గం అధ్యక్షులుగా ఎల్లిపాయల ఆనంద్? ను నియమిస్తూ నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షులు కు అందజేశారు.అలాగే పట్టణ మండల అధ్యక్షుడిగా బబ్లు, రాజులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు లాలప్ప, కుమార్ ,హరి,చంద్ర , బాలాంజనేయులు ,ఎంఆర్పిఎస్ జిల్లా నాయకురాలు గుత్తి సునీత ,పకీరప్ప, హొన్నూరు, ఓబులేసు,ఇషాక్ ,ఆనంద్, నవీన్ ,పెద్దిరాజులు, శశి తదితరులు పాల్గొన్నారు.

## పిఎండిఎస్ సాగు చేసిన పొలాన్ని పరిశీలించిన
# జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్

**సూళ్లూరుపేట మే 22 సూర్య న్యూస్** నియోజకవర్గం లో దొర వారి సత్రం మండలం లోని తల్లంపాడు గ్రామంలో పిఎండిఎస్ సాగు చేసిన పొలాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్





వెంకటేశ్వర్ సందర్శించారు.గురువారం తల్లంపాడు గ్రామంలో పి.యం.డి.ఎస్ పైరు 11 రకాల విత్తనాల్ని గోవర్ధన్ అనే రైతు పోలం లో వేయడం జరిగింది. వీటి వల్ల ఉపయోగాలని గ్రామ రైతులకు ఏపీ సీఎన్ ఎఫ్ డిపిఎం శ్రీ షణ్ముగం మరియు ఏడిఏ అగ్రికల్చర్ జి.అనిత వారు కలెక్టర్ గారికి వివరించడం జరిగినది వీటిని వేసుకొని భూమి సారవంతం అవుతుందని తేమశాతం ఎక్కువ సమయం నిలుపుకుంటుందని తద్వారా ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవచ్చని గ్రామంలోని రైతులందరికీ కూడా వివరించడం జరిగింది.కలెక్టర్ మాట్లాడుతూ పి యం డి ఎస్ కిట్స్ జిల్లా వ్యాప్తంగా సుమారుగా 25 వేల ఎకరాలలో ఈ సంవత్సరము వేయించే విధంగా ప్రణాళిక సిద్ధపరచద్దపరచబడిందని తెలియజేయడమైనది. తల్లంపాడు గ్రామంలో గోవర్ధన్ వేసిన రెండు రకాల మినుము పంటను కూడా సందర్శించడం జరిగినది. గ్రామ రైతులు నెర్రి కాలవ బాగు చేసి గ్రామంలో ఉన్న 150 ఎకరాలకి సాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలని రైతులు కలెక్టర్ గారికి విన్నవించుకోవడం జరిగినది వ్యవసాయ శాఖ ద్వారా మరియు ఏపీ సీఎన్ ఎఫ్ సిబ్బంది ద్వారా పిఎండిఎస్ కిట్స్ రైతులుకి అందించి వారి పొలాల్లో వేసే లాగున చర్యలు చేపట్టాలని అధికారులకి సూచించడమైనది. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఎక్కువ టన్నులు రైతులు పండించే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని జిల్లా కలెక్టర్ వారు రైతులకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏపీ సీఎం ఎఫ్ సిబ్బంది, దొరవారి సత్రం మండల వ్యవసాయ అధికారి జ్యోతిర్మయి , మండల గ్రామస్థాయి అన్ని శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## గురుధామ్ ఆశ్రమాన్ని దర్శించుకున్న
# ఎమ్మెల్యే తాతయ్య

**జగ్గయ్యపేట మే22 సూర్య న్యూస్ :** హనుమాన్ జయంతి సందర్భంగా జగ్గయ్యపేట మండలంలోని బలుసుపాడు గ్రామంలోని శ్రీ గురుధాం ధర్మక్షేత్రం నందు శివ శ్రీ



గురుదంపతుల ఆధ్వర్యంలో చతుర్ముఖ ఆంజనేయ స్వామి సన్నిధిలో ధ్వజారోహణం, పూజ,హారతి కార్యక్రమం మరియు శోభాయాత్ర జరిగాయి.స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్(తాతయ్య) సతీ సమేతంగా ఆశ్రమంలో గురుదేవులు గెంటేల వెంకటరమణను దర్శించుకుని ఆశీర్వాదం తీసుకున్నారు.అనంతరం అక్కడ జరుగుతున్న ఆంజనేయస్వామి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హనుమాన్ జయంతి సందర్భంగా ఆంజనేయ స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.హిందువుల ఐక్యతకు,సమైక్యతకు నిదర్శనంగా హనుమాన్ జయంతి నిలుస్తుందని,శ్రీరాముడి బంటు హనుమాన్ ఆశీస్సులు అందరికీ కలగాలని,ఆంజనేయ స్వామి కరుణా కటాక్షాలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ప్రతి గ్రామంలో ఆంజనేయుడు ఉంటాడని ఆంజనేయస్వామి ఉన్న గ్రామం సుఖశాంతులతో ఉంటుందన్నారు.

# ఉపాదామి కూలీలు వేతనాల కోసం గగ్గోలు

### నియోజకవర్గ ఇన్చార్జి బహుజన సమాజ్ పార్టీ జుత్తుక నాగేశ్వరరావు

**జగ్గంపేట మే 22 సూర్య న్యూస్:** ఉపాధి కూలీలకు ఏప్రియల్ నుండి వేతనాలు చెల్లించక పోవడంతో గొగ్గోలు పెడుతున్నారని బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జుత్తుక నాగేశ్వరరావు అన్నారు. గురువారం పంచాయితీ రాజ్ అతిథి గృహం వద్ద. ఉపాధి హామీ పని చేస్తున్న కూలీల వద్దకు వెళ్ళి వారితో మాట్లాడారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏప్రియల్ నుండి కూలీ ఇవ్వలేదని వారు చెప్పారన్నారు. గత ప్రభుత్వంలో సొమ్ములు వెంటనే వచ్చేవని, ఈ ప్రభుత్వంలో నెలలు తరబడి వేతనాలు ఇవ్వటం లేదని వారు ఆవేదన చెందారన్నారు. రోజు కూలీ వెళ్తే కానీ పూట గడవని ఇటువంటి వారికి వెంటనే కూలీ సొమ్ములు చెల్లించాలని అలాగే ఉపాధి కూలీలకు పని చేసే చోట ఎండాకాలంలో కనీస





సౌకర్యాలు కూడా కల్పించడం లేదని గత ప్రభుత్వంలో తార్ పాలలో వేసేవారిని మజ్జిగ పంపిణీ కూడా చేసేవారని అలాగే మట్టి పని నిమిత్తం పలుగు పారా వస్తువులు ఇచ్చే వారిని ఈ సందర్భంగా ఆయన అన్నారు ఈ విషయాలన్నీ కలెక్టర్ గారు దృష్టికి తీసుకెళ్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు ఉపాధి కూలీలకు వేతనాలు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**పామిడి మే 22 సూర్య న్యూస్:** హనుమాన్ జయంతి సందర్భంగా పట్టణంలో ఉన్నటువంటి పంచముఖ ఆంజనేయ స్వామి కోట ఆంజనేయ స్వామికలాపురం ఆంజనేయస్వామి దేవాలయం మరియు పలు ఆంజనేయ స్వామి దేవాలయలో వేకువ జామున నాలుగు గంటల నుండి స్వామివారికి పలు అభిషేకాలు అర్చనలు చేసి వచ్చినటువంటి భక్తాదుల అందరికీ తీర్థ ప్రసాదాలు అన్నదాన కార్యక్రమాలు చేపట్టడమే గాక వివిధ భజన బృందం వారిచే భజన చేసి పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం ముందు గ్రామోత్సవం ప్రధాన కార్యక్రమం చేపట్టారు స్వామి



వారిని దర్శించుకునేందుకు పక్కాదులు బారులు తీరారు అనంతరం పలు అర్చకులు మాట్లాడుతూ ఎటువంటి దోషం ఉన్న ఎటువంటి ఆపద ఉన్న వరాలు అందించే స్వామి పంచముఖ ఆంజనేయ స్వామి మరియు శ్రీరామ అంటే పలికే దేవుడుగనుక ఆంజనేయస్వామిని తలుచుకున్న వారికిఆపదలు ఉండవని బాక్తదులు విశ్వాసం నమ్మకంగనుక ప్రతిరోజు స్వామిని దర్శించుకొనటం కొంతమంది అన్వాయితీగా వస్తుందని స్వామి వారు తెలియజేశారు.

# అత్యంత వైభవంగా హనుమజ్జయంతి వేడుకలు

**కర్నూలు మే22 సూర్య న్యూస్:** కార్యసాధకుడికి హనుమంతుడే ఆదర్శమని, ప్రత్యేకించి యువత ఆశించిన లక్ష్యాన్ని చేరుకోవాలంటే హనుమంతుని పట్టుదల పరాక్రమం అలవరచుకోవాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. హనుమజ్జయంతిని పురస్కరించుకుని ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఏడు కేంద్రాల్లో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఓర్వకల్లులోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం, గోనెగండ్ల లోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం, హొలగుంద లోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం, మద్దికేర మండలం,



బురుజుల గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం, నందికొట్కూరులోని శ్రీ రామాలయం, జూపాడుబంగ్లా మండలం, పారుమంచాల గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం, మిడుతూరు మండలం, కలమందలపాడు గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు హనుమజ్జయంతి వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం ఆంజనేయ స్వామికి అభిషేకం, సింధూరాభిషేకం, ఆకుపూజ, విశేషాలంకరణలు, సామూహిక హనుమాన్ ఛాలీసా పారాయణం, భజనలు, తదనంతరం వక్తలచే హనుమజ్జయంతి విశిష్టతపై ధార్మిక ప్రవచనాలు వినిపించారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### నత్త నడకన మునేరు

# బ్రిడ్జి మరమ్మత్తు పనులు..!

**జగ్గయ్యపేట మే22 సూర్య న్యూస్ :** కొద్దినెలల క్రితం వరదలు ఉధృతంగా వచ్చి వత్సవాయి మండలం లింగాల గ్రామం వద్ద మున్నేరు బ్రిడ్జి పూర్తిగా పాడైపోయింది. ఈ



బ్రిడ్జి ఆంధ్రబితెలంగాణ రాష్ట్రాలను కలిపే ముఖ్య మార్గం. నిత్యం వందలాది లారీలు,కార్లు, వేల సంఖ్యలో ఆటోలు, బైకులు ఈ వంతెన మీదుగా ప్రయాణం చేసేవి. ఈ బ్రిడ్జి మరమ్మత్తుల సంద ర్భంగా వాహనాలను ప్రస్తుతం జగ్గయ్యపేటబిబోనకల్ మధ్య దారి మళ్లించారు. ఈ వైపుగా ప్రయాణం చాలా కష్టతరం, ఇబ్బందికరంగా ఉంటుంది. ఇరు రాష్ట్రాలకు అత్యవసర రహదారి అయినప్పటికీ ఈ వంతెన పనులు నత్తనడకన సాగటంపై ఈ ప్రాంత వాహనదారులు,ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రాకపోకలకు అనువుగా త్వరగా ఈ వంతెన మరమ్మతు పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను కోరుతున్నారు.

# గర్భిణీ స్త్రీలు సరైన పోషకాలు తీసుకోవాలి : డాక్టర్ శ్రీలేఖ



**నందవరం మే 22 సూర్య న్యూస్ :** ప్రతి గర్భిణీ స్త్రీ తాను వ్యక్తిగతంగా సరైన పోషకాలు తీసుకోవాలని, మెడికల్ ఆఫీసర్ శ్రీలేఖ అన్నారు. గురువారం నందవరం లో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు మూర్చ వ్యాధి దినోత్సవం సందర్భంగా గర్భిణీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు సరైన పోషకాలతో కూడిన ఆహారం, చిన్నపాటి నడక విశ్రాంతి తీసుకోవాలని,అన్నారు. అలాగే క్రమం తప్పకుండా డాక్టర్ ను సంప్రదించి ఆరోగ్య పరిక్షలు చేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ అధికారులు సుశీల, శ్రీనివాసులు, నరసింహులు, సిబ్బంది పాల్గొన్నారు.

## యోగా, ధ్యానం ను అలవర్చుకోండి.. తహసీల్దార్






**హిందూపురం మే 22సూర్య న్యూస్ :** ప్రస్తుత సమాజం లో ప్రతి ఒక్కరు యోగా, ధ్యానం ను అలవర్చుకొని దినచర్య లో భాగస్వామ్యం చేసుకోవలెనని లేపాక్షి తహసీల్దార్ సౌజన్య లక్ష్మి పేర్కొన్నారు. గురువారం లేపాక్షి నవోదయ పాఠశాల ఆవరణం లో 11వ అంతర్జాతీయ యోగా దిన మాసోత్సవం ప్రారంభం వేడుకకార్యక్రమం ను యోగా మాస్టర్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగా అలవర్చుకొని సంపూర్ణ ఆరోగ్యం పొంద్దాలి అన్నారు. ఈ కార్యక్రమం లొ మండల కన్వీనర్ జయప్ప మాజీ ఎం పి పి ఆనంద్ కుమార్, ఎంపీడీఓ నరసింహ మూర్తి, డి టీ కుమార్ రెడ్డి, లేపాక్షి యస్ ఐ నరేంద్ర, ఆర్ట్ ఆఫ్ లివింగ్ యువచార్య, వట్టేన్న, నలినాక్షి, దాదాపు 20మంది యోగా సాధకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

**హిందూపురం మే 22సూర్య న్యూస్ :** స్థానిక పట్టణంలో హిందూ సురక్ష సేవా సమితి ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి శోభాయాత్ర నిర్వహించారు, ఈ



సందర్భంగాహిందువుల జన సందోహం నడుమ సూగురు ఆంజనేయ స్వామి దేవాల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం పల్లకి లో సీత రామ లక్ష్మణుల ఆంజనేయ స్వామి ప్రతిమల ఊరేగింపుతో హనుమాన్ శోభాయాత్ర అంగరంగ వైభవంగా సాగింది. కాసాయి జెండాల చేత భూని రామలక్ష్మణ జానకి జై బోలో హనుమాన్ కి అనే నినాదాలతో ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర సాగింది. జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ అనే నామ స్మరణంతో ప్రధాన వీధి హనుమాన్ శోభాయాత్ర సాగించారు,సూగూరు ఆంజనేయ స్వామి దేవాలయం నుండి వాల్మీకి సర్కిల్, పొట్టి శ్రీరాములు సర్కిల్, మెయిన్ బజార్, గాంధీ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్ మీదుగా శ్రీ కంఠపురం, మోడల్ కాలనీ ఆంజనేయ స్వామి దేవాలయం వరకు హనుమాన్ శోభయాత్ర సాగింది, హిందువులు ఎంతో ఉత్సాహంగా హనుమాన్ శోభ యాత్రలో పాల్గొని విజయవంతం చేశారు, ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున హిందూ సంఘాల నాయకులు, పుర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### హనుమాన్ జయంతి సందర్భంగా దాసాంజనేయ స్వామి వారి

# ఆలయంలో ప్రత్యేకపూజలు

**బూర్గంపాడు మే 22 సూర్య న్యూస్ :** మండలం లో సారపాకలో హనుమాన్ జయంతి సందర్భంగా భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి దర్శనానికి వేలాదిగా వచ్చిన





హనుమాన్ దీక్షపరులకు ,భక్తులకు శ్రీ శ్రీ దాసాంజనేయ స్వామి దేవాలయం వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగినది. ఉదయం నుండి స్వామివారికి అభిషేకము అష్టోత్రము ఆకు పూజ 108 సార్లు హనుమాన్ చాలీసా వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ దాసాంజనేయ స్వామి ఆలయం వద్ద సుమారు 700 మందికి సుదూర ప్రాంతం నుండి విచ్చేసిన భక్తులు అన్న ప్రసాద తయారు చేయడం జరిగినదని ఈ ఆలయం అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కేంద్రబిందుగా విరజిల్లుతుందని ఆలయ నిర్మాణం జరుగుతు న్నందువలన భక్తులు ధన రూపేనా వస్తు రూపేనా ఆలయ నిర్మాణానికి సహాయ సహకారాలు అందించి స్వామి వారి కృపకు పాత్రలు కావాల్సిందిగా కోరుతు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రపంచ వ్యాప్తంగా తెలుగుజాతి ఖ్యాతిని చాటిన తెలుగుదేశం పార్టీ

### దార్శనికులు సీఎం చంద్రబాబు నాయకత్వంలోనే ఏపీ సమగ్రాభివృద్ధి, పేదల సంక్షేమం సాధ్యం.

### కోటికి పైగా సభ్యత్వాలతో రికార్డు సృష్టించిన టీడీపీ..మంత్రి లోకేష్ సారథ్యంలో కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట

**ఎన్టీఆర్ బ్యూరో మే 22సూర్య న్యూస్**

జిల్లా లో ఇబ్రహీంపట్నం ప్రపంచవ్యాప్తంగా తెలుగుజాతి ఖ్యాతిని ఇనుమడింప చేసిన గొప్ప పార్టీ తెలుగుదేశం పార్టీ అని, తెలుగుదేశం పార్టీ సభ్యునిగా ఉండటం ఒక గౌరవం, మర్యాద అని, తెలుగువారి ఆత్మగౌరవాన్ని రక్షించడం కోసం ఆనాడు అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని, ఆయన ఆశయాల సాధనకు తెలుగుదేశం పార్టీ నిరంతరం కృషి చేస్తుందని మైలవరం శాసనసభ్యులు, టీడీపీ ఇంఛార్జి వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని గుంటుపల్లిలో సీఏ కన్వెన్షన్ లో జిల్లా మినీమహానాడును గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షులు నెట్టెం రఘురాం , విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) , ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ , టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య , స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ , టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా, మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న , విజయవాడ తూర్పు శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ , జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) , ఉమ్మడి కృష్ణాజిల్లా మాజీ చైర్ పర్సన్ గద్దె అనురాధ , మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు , నాగార్జున సాగర్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కోట వీరబాబు , టీడీపీ అధికార ప్రతినిధి రఫీ తదితర టీడీపీ నేతలతో మైలవరం శాసనసభ్యులు, టీడీపీ నియోజకవర్గ ఇంఛార్జి వసంతవెంకటకృష్ణప్రసాదుపాల్గొన్నారు. ముందుగా తెలుగుదేశం పార్టీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. జోహార్ ఎన్టీఆర్, జై తెలుగుదేశం, జై చంద్రబాబు అంటూ నినాదాలు చేశారు. అన్న ఎన్టీఆర్ ప్రతిమకు పూలమాలలు వేసి, పుష్పములు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు.



అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులలో తన తండ్రి మాజీ హోంశాఖ మంత్రి వసంత నాగేశ్వరరావు కూడా ఉండటం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. దార్శనికులు సీఎం చంద్రబాబు నాయకత్వంలోనే ఏపీ సమగ్రాభివృద్ధి, పేదల సంక్షేమం సాధ్యమన్నారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి ఆనాడు ఉమ్మడి ఏపీ సీఎంగా ఉన్నప్పుడే సీఎం చంద్రబాబు ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. 2019లో ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ఏపిని అంధకారంలోకి నెట్టాడని అన్నారు. ఏపీని ఎలా అభివృద్ధి చేద్దామని సీఎం చంద్రబాబు ఆలోచిస్తే, ఏపీలో ఏ వనరులను ఎలా దోచుకోవాల అని జగన్మోహన్ రెడ్డి ఆలోచించాడన్నారు. మద్యం, ఇసుక మాఫియా ద్వారా వేల కోట్ల రూపాయలను పక్కదారి పట్టించారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి విధ్వంసకర పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. సీఎం చంద్రబాబు తన పరిపాలనా దక్షతతో ఏపీని గాడిలో పెడుతున్నారని అన్నారు. ఏపీ ఉజ్వల భవితకు



2029లో కూడా సీఎంగా చంద్రబాబు ని అందరూ గెలిపించుకోవాలన్నారు. ఇందుకు మనమంతా ఆయనతో కలిసి నడవాలని పిలుపునిచ్చారు. టీడీపీ జాతీయ కార్యదర్శి, మంత్రి లోకేష్ సారథ్యంలో కార్యకర్తల సంక్షేమానికి టీడీపీ పెద్దపీట వేసిందన్నారు. కోటికి పైగా సభ్యత్వాలతో రికార్డు సృష్టించినట్లు వెల్లడించారు. నారా లోకేష్ కి ఎప్పుడు పార్టీ పగ్గాలు పూర్తిగా అప్పచెప్పాలో సీఎం చంద్రబాబు కి తెలుసని, ఇప్పుడు ప్రత్యేకంగా తీర్మానం అవసరం లేదన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని ఎంపీపీలు, జడ్పిటిసీలు, ఎంపీటీసీలు, సర్పంచిలు పూర్తిగా టీడీపీ విజయకేతనం ఎగురవేసేందుకు మంతా ఐకమత్యంగా పనిచేద్దామన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వాన్ని మరింత బలపరుద్దామ న్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేలకు, ప్రజాప్రతినిధులకు, టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు స్థానిక శాసనసభ్యులు కృష్ణప్రసాదు ఘనంగా స్వాగతం పలికారు.

### ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించిన

# ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్





**కర్నూలు మే 22సూర్య న్యూస్ :** జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూలు డిఎస్పీ జె.బాబుప్రసాద్ పర్యవేక్షణలో కర్నూలు ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్ తన సిబ్బందితో కలిసి గురువారం కర్నూలు కోత్తపేట దగ్గర ఉన్న ట్రాఫిక్ పోలీసుస్టేషన్ లో 50 మంది ఆటో డ్రైవర్లకు రహదారి భద్రత నిబంధనల పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కు విడియోలు చూయించారు. ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ చేశారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. ఆటో డ్రైవర్ లు డ్రైవింగ్ లెసెన్సులు,ఆటోలు నడిపేటప్పుడు ఆటోల రికార్డులు తప్పక కలిగి ఉండాలనితెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి మోటారు వాహనాల చట్టం ప్రకారం జరిమానాలు విధించారు.

### పహల్గాం దాడిలో అశువులు బాసిన భారతీయులకు

# ఆత్మశాంతి చేకూర్చాలని శాంతి ర్యాలీ



**హిందూపురం మే 22 సూర్య న్యూస్:** జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పేహల్గాం లో అశువులు బాసిన 26 మంది భారతీయుల ఆత్మకు శాంతి చేకూరాలని మూడురోజుల సంతాపదినాల్లో భాగంగా జనసేన పార్టీ ఇంచార్జ్ ఆకుల ఉమేష్ ఆధ్వర్యంలో గురువారం అంబేద్కర్ సర్కిల్ నందు ర్యాలీ , మానవహారం నిర్వహించి ఉగ్రవాదం నశించాలని , భారతీయుల ఐక్యత వర్ధిల్లాలని, టెర్రరిస్టులని ఎన్కౌంటర్ చేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ,కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ఎస్సై రఘునాథరావును..

# అభినందించిన కాకినాడ ఎస్పీ



**జగ్గంపేట మే 22సూర్య న్యూస్:** జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఐపీఎస్ జగ్గంపేట ఎస్ఐ రఘునాథరావు ను అభినందించారు. గురువారం కాకినాడ ఎస్పీ కార్యాలయంలో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కేసులు తగ్గించడంలో (క్రైమ్ రేట్) ప్రత్యేక శ్రద్ధ కనబరిచి విధులు నిర్వహించిన ఎస్సై టి.రఘునాథరావును ఎస్పీ అభినందిస్తూ ప్రశంస పత్రం అందజేశారు.

# పుల్లేటి కట్ట డ్రైయిన్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తాము

**ఎంపి కేశినేని శివనాథ్**

### వైసీపీ తన పాలనలో విజయవాడ అభివృద్ధిని పట్టించుకోలేదు

### 3వ డివిజన్‌లో పర్యటించిన ఎంపీ కేశినేని శివనాథ్ ఎమ్మెల్యే గద్దె రామమోహన్

**ఎన్టీఆర్ బ్యూరో మే 22 సూర్య న్యూస్** విజయవాడ తూర్పు నియోజకవర్గంలోని ప్రధాన సమస్యల్లో ఒకటైన పుల్లేటి కట్ట డ్రైయిన్, రోడ్డు సమస్యకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపుతుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 3వ డివిజన్ గుణదల పంచాయితీ ఆఫీస్, పోస్టాఫీస్ ఏరియాల్లో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కలిసి గురువారం పర్యటించారు. కార్పోరేషన్ పట్టణప్రణాళిక విభాగం, ఇంజనీరింగ్ విభాగం అధికారులతో పాటుగా స్థానికులతో కలిసి పుల్లేటి కట్ట రోడ్డును స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ చిన్నపాటి వర్షానికే నగరంలోని రహదారులపై నీరు నిల్వ ఉంటున్నాయని చెప్పారు. 2014వ సంవత్సరంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నగరంలోని డ్రైయినేజీ వ్యవస్థను మెరుగుపర్చడానికి స్ట్రామ్ వాటర్ నిధులను సుమారు రూ. 450 కోట్లను కేంద్రం నుంచి తీసుకువచ్చారని చెప్పారు. ఆ నిధులతో నగరంలోని కొన్ని ప్రాంతాల్లో పనులు కూడా చేపట్టామన్నారు. 2019వ సంవత్సరంలో ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆ స్ట్రామ్ వాటర్ నిధులతో చేపట్టిన పనులను ముందుకు సాగనివ్వలేదన్నారు. ఆ నిధులను ఏమీ చేశారో కూడా తెలియని పరిస్థితి అన్నారు. అందువల్లనే ఇప్పుడు చిన్నపాటి వర్షానికి సైతం నగరంలోని కాలనీలు జలమయం అవుతున్నాయన్నారు. ఐదు సంవత్సరాల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హాయంలో విజయవాడ నగరం అభివృద్ధి గురించి అస్సలు పట్టించుకోలేదన్నారు. నగరంలోని డ్రైయినేజీ వ్యవస్థను మెరుగుపరచడానికి కూటమి ప్రభుత్వం మళ్ళీ చర్యలను చేపట్టిందన్నారు. అందులో భాగంగా పుల్లేటి



కట్ట డ్రైయిన్‌తో పాటుగా రోడ్డును విస్తరించడం ద్వారా చాలా వరకు సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. అందుకోసం కాలనీలోని కొన్ని రహదారులను తాత్కలికంగా మూసి వేయాల్సిన పరిస్థితులు కూడా ఉన్నాయని, అందుకు కాలనీ వాసులు తమకు సహకరిస్తామని చెప్పారన్నారు. డ్రైయిన్‌తో పాటుగా రోడ్డును విస్తరించడం ద్వారా సమస్య పరిష్కారం అవుతుందన్నారు. రోడ్డు రెండు వైపులా విస్తరిస్తామని ఈ అంశంపై మున్సిపల్ కమీషనర్‌తో సమావేశం నిర్వహించనున్నామని ఎంపీ చెప్పారు. ఇ ఎస్ ఐ ఆసుపత్రి నుంచి రమేష్ హాస్పిటల్ వరకు ఈ డ్రైయిన్ నిర్మాణం చేస్తామన్నారు. డ్రైయిన్ సరిగా ఉండటం వల్ల మురుగునీరు నిల్వ ఉండదని దీనివల్ల స్థానికులకు ఆరోగ్య సమస్యలు రావని ఎంపీ కేశినేని శివనాథ్ చెప్పారు. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ 2014వ సంవత్సరంలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్ట్రామ్ వాటర్ నిధులతో నగరంలో డ్రైనేజీల వ్యవస్థను మెరుగు పర్చడానికి చర్యలు చేపట్టి నిధులను కూడా సమకూర్చారని చెప్పారు. ఆ సమయంలోనే పనులు కూడా చేపట్టామన్నారు. నగరంలోని డ్రైయినేజీ సమస్యలను పరిష్కరించడానికి ఎన్ని కోట్ల రూపాయిలు అయినా మంజూరు చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సిద్ధంగా ఉన్నారన్నారు. పుల్లేటి కట్ట డ్రైయిన్ విస్తరించడం ద్వారా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తోందన్నారు. డ్రైయిన్, రోడ్డు విస్తరణ అంశంపై మున్సిపల్ కమీషనర్‌తో పాటుగా ఇతర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి చర్చించి పరిష్కార మార్గం చూపుతామని అన్నారు. పుల్లేటి కట్ట డ్రైయిన్ సమస్యకు కూటమి ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపుతుందని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దేవినేని అపర్ణ, ముమ్మనేని ప్రసాద్, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి దేవినేని చందు, టిడిపి సీనియర్ నాయకులు బొప్పన భవనకుమార్, శాలివాహన కుమ్మరిసంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పేరిపి ఈశ్వర్, ఎన్టీఆర్ జిల్లా టిడిపి తెలుగుదేశం ఉపాధ్యక్షులు చలసాని రమణ, 2వ డివిజన్ ప్రెసిడెంట్ దాసరి గాబ్రియేల్, టిడిపి నాయకులు ఎలయంచిలి పండు, రగని సాయి,భాస్కర్, జనసేన నాయకులు గుత్తికొండ కృష్ణమోహన్, సిటీప్లానర్ సంజయ్ రత్నకుమార్, ఏసీపీ మోహన్‌బాబు, ఈఈ సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

సూర్య
శుక్రవారం 23 మే, 2025

### హొళగుంద మండల టిడిపి కన్వీనర్ పదవిని...

## ఎళ్ళార్తి కురువ దర్గన్నకే కేటాయించాలి

**హొళగుంద మే 22 సూర్య న్యూస్ :** మండలంలోని టిడిపి కన్వీనర్ పదవిని ఎల్లార్తి గ్రామానికి చెందిన కురువ దర్గాలకే ఇవ్వాలని ఇతర సామాజిక వర్గాల వారు డిమాండ్



చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎల్లార్తి టిడిపి ఎంపిటిసి బసప్ప, సర్దార్,గాది లింగ, గర్జప్ప ,నాగరాజు, చాగప్ప తదితరులు మాట్లాడుతూ మండలంలో అందరితో మంచి పేరు ప్రఖ్యాతలు కలిగి అందరికీ పార్టీలో పట్టుకున్న వ్యక్తి సౌమ్యుడని, పార్టీ గెలుపు కోసం శ్రమించే వ్యక్తి ఆకట్టుకునే వాక్యాతుర్యం కలిగిన వ్యక్తిగా పేరొందిన ఎళ్ళార్తి కురువ దర్గన్నకే టిడిపి మండల కన్వీనర్ కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. మండలంలో టిడిపి సీనియర్ నాయకుడిగా ప్రతిపక్షం ఉన్న సమయంలో కేసులకు భయపడకుండా నమ్ముకున్న పార్టీ సిద్ధాంతానికి కేసులు కూడా తమపై బనాయించుకొని, సేవలు చేసిన వ్యక్తిగా తన సామాజిక వర్గానికి రాష్ట్రస్థాయిలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జిల్లా అధ్యక్షులుగా ధోని చేసి కుల ఐక్యతతో కుల బలం కలిగి సామాజిక సాంఘిక రాజకీయాలలో అపార అనుభవం కలిగిన ఏకైక వ్యక్తిగా కురువ దర్గన్నకు పేరుందని అలాగే ఇతర సామాజిక వర్గాల వారిని సైతం కలుపుగోలుగా ఉంటూ అందరితో మన్ననలు పొందుతూ ఉన్నారని అలాంటి వ్యక్తికి పార్టీ మరి అభివృద్ధిపరిచేందుకు తోడ్పాటు అందించవచ్చని ఆశాభావంతో పాటు డిమాండ్ చేశారు. పార్టీ ఇన్చార్జి వీరభద్ర గౌడ్ సైతం కురువ దర్గన్నకు మండల కన్వీనర్ పదవి వచ్చేలా చూడాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో డీలర్ బీమా, మారేష్, తదితర కురువ ఇతర సామాజిక వర్గాల నాయకులు పాల్గొన్నారు.

## కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

**నేరాల నివారణకు ప్రజలు సహకరించాలి**

**కర్నూలు మే 22సూర్య న్యూస్ :** జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు కర్నూలు డిఎస్పి బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూలు నాల్గవ పట్టణ సిఐ మధు సుధన్ గౌడ్ ,కర్నూలు సబ్



డివిజన్ ఎస్ఐలు, సిబ్బంది, హొంగార్డ్స్ తో కలిసి కర్నూలు నాల్గవ పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలోని షరీన్ నగర్ లో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.పాత నేరస్తులు,రౌడీషీటర్స్ , ట్రబుల్ మాంగర్స్ ఇళ్లల్లో తనిఖీలు చేశారు.పాత నేరస్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.వాహన పత్రాలు సరిగా లేని 12 బైక్ లను స్వాధీనం చేసుకున్నారు.షరీన్ నగర్ ప్రజలతో నాల్గవ పట్టణ సిఐ మధుసుధన్ గౌడ్ మాట్లాడుతూ నేరాల నివారణకు ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు. చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యక్రమాల గురించి ఎప్పటికప్పుడు పోలీసులకుసమాచారంఅందించాలన్నారు.ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానస్పదంగా కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసు వారికి సమాచారం అందించాలన్నారు.

## హనుమాన్ జయంతి వేడుకల్లో ఎంపీ వైయస్.అవినాష్ రెడ్డి

**పులివెందుల టౌన్ మే 22సూర్య న్యూస్** హనుమాన్ జయంతి పురస్కరించుకుని పులివెందుల లోని పలు ఆంజనేయ స్వామి గుడి కమిటీల ఆహ్వానం మేరకు పార్లమెంట్



సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి మరియు వైఎస్ మనోహర్ రెడ్డి మొదట స్థానిక పాత మార్కెట్ సమీపంలో ఉన్న పడమర ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు. తదనంతరం స్థానిక పిడబ్లుడి కాలనీలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందించారు, ఆయన మాట్లాడుతూ ప్రజలంతా సంతోషంగా ఉండాలని శ్రీ ఆంజనేయ స్వామి ని కోరడం జరిగినదని ఆయన తెలిపారు. కార్యక్రమం లో మునిసిపల్ చైర్మన్ వరప్రసాద్, రాష్ట్ర మాజీ డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, మండల నాయకులు వేల్పుల రాము, పట్టణ ఉపాధ్యక్షులు పార్నపల్లి కిషోర్, రాష్ట్ర బూత్ కమిటీ నాయకులు చంద్రమౌళి, కౌన్సిలర్ లు విజయ్ నాయుడు, కో ఆప్షన్ చంద్రమౌళి, టెంపుల్ ఛైర్మెన్ సుధీకర్ రెడ్డి, బ్యాటరీ ప్రసాద్, కమిటీ నిర్వాహకులు చలమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబాబాద్ మే 22 సూర్య న్యూస్:** బయ్యారం మండల కేంద్రంలో స్థానిక రామాలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గురువారం హనుమన్ జయంతి వేడుకలను



ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,రామాలయ ఉత్సవ కమిటీ సభ్యులు మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి నీ శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ జయంతి సందర్భంగా ఆంజనేయ స్వామికి హనుమాన్ చాలీషా,అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ పూజలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పూజల అనంతరం భక్తులందరూ జగ్గతండా, బయ్యారం పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు.కోదండ రామస్వామి ఫంక్షన్ హాలులో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ అన్నదాన కార్యక్రమంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు వెళ్తున్న క్రమంలో మార్గ మధ్యలో ఈ కార్యక్రమానికి హాజరయ్యానని అన్నారు.మంత్రి నీ కలిసిన స్థానిక రైతులు బయ్యారం పెద్ద చెరువు అభివృద్ధి చేయాలని కోరారు.అతి త్వరలోనే బయ్యారం పెద్ద చెరువును సందర్శిస్తానని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్,వేల్పుల శ్రీనివాస్,తిరుమల చంద్రారెడ్డి, చెరుకుపల్లినాగమణి, వెంకటపతి,బానోతు రాము,లక్ష్మి,రమేష్,నాగరాజు,పగడాల శ్రీనివాస్,పోతుగంటి సుమన్, చెరుకుపల్లి నరసయ్య,బరిగల ఉపేందర్,రవి,వై.యస్, కొల్లా వెంకటేశ్వర్లు,పుసులూరి మాధవరావు, చల్లగుల్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### పాలీసెట్ ఎంట్రన్స్ ఫలితాలలో ప్రతిభ కనబరిచిన మేఘన కోచింగ్ సెంటర్

## విద్యార్థులను అభినందించిన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల మే 22సూర్య న్యూస్ :** ఏప్రిల్ 30వ తేదీన నిర్వహించిన పాలీసెట్ ఎంట్రన్స్ ఫలితాలలో ప్రతిభ కనపరిచిన మేఘన కోచింగ్ సెంటర్ విద్యార్థి కురువ సాత్విక్ 120 మార్కులకు 119 మార్కులు సాధించి జిల్లా ఫస్ట్ ర్యాంక్ మరియు స్టేట్ 43 వ ర్యాంకు సాధించడం జరిగింది అదేవిధంగా అర్మాన్ అహమ్మద్ 107 మార్కులు,బి.పూర్విత 98 మార్కులతో స్టేట్ లెవెల్ ర్యాంకు సాధించడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ వారి కార్యాలయం (రాజ్ టాకీస్) నందు వారిని ఘనంగా మెమెంటోలతో సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పాలీసెట్ ఎగ్జామ్ లో స్టేట్ లెవెల్ ర్యాంకులు నంద్యాల విద్యార్థులు సాధించడం చాలా సంతోషంగా ఉందని స్టేట్ లెవెల్ ర్యాంకులు సాధించడానికి విద్యార్థులలో ఉన్న ప్రతిభను గుర్తించి వారికి తగిన రీతిలో కోచింగ్ ఇచ్చిన మేఘనా కోచింగ్ సెంటర్ డైరెక్టర్ జయ సింహారెడ్డి ను మరియు స్టేట్






లెవెల్ ర్యాంకులు సాధించిన విద్యార్థిని,విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.ఈ సందర్భంగా మేఘన కోచింగ్ సెంటర్ డైరెక్టర్ జయ సింహా రెడ్డి మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి మేఘనా కోచింగ్ సెంటర్లో స్టేట్ లెవెల్లో ర్యాంకు సాధించడం జరుగుతుందని మా కోచింగ్ సెంటర్లో 235 మంది విద్యార్థులు ఎగ్జామ్ రాయగ అందులో 216 మంది విద్యార్థులు అర్హత సాధించారు 92 శాతం అర్హత సాధించడం జరిగిందని స్టేట్ ర్యాంకులు మరియు జిల్లా 1%ర% ర్యాంకులు సాధించడానికి కృషి చేసిన మా అధ్యాపక బృందమైన శివ , జమాల్ ,మల్లికార్జున, హమీద్ ,వంశీ , నరేష్ , వీరశేఖర్ మరియు అధ్యాపక బృందానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## 24 న పుట్టపర్తిలో జిల్లా మినీ మహానాడు

**గోరంట్ల మే 22 సూర్య న్యూస్** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈనెల 24 వ తేదీన శనివారం జిల్లా కేంద్రంలోని పుట్టపర్తిలో



మినీ మహానాడు నిర్వహిస్తున్నట్లు గోరంట్ల మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... పుట్టపర్తి పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయం లో జిల్లా మినీ మహానాడు భారీ ఏర్పాట్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు, రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు ఈ మినీ మహానాడు కార్యక్రమానికి శనివారం ఉదయం 10 గంటలకు కార్యాలయం నుండి వాహనాల్లో ర్యాలీగా తరలి వచ్చి మండలం లోని తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, టీడీపీ శ్రేణులు తప్పని సరిగా పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, ఉత్తమ రెడ్డి, మాజీ సర్పంచ్ నరేష్ కుమార్, నిడి మామిడి , నిమ్మల శ్రీధర్, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, పార్లమెంట్ కార్యదర్శి షేక్ అజ్మతుల్లా, కురుమాల జయరామ్, నరేష్ కుమార్ యాదవ్, వృషభ దేవుడు,అనుమోలు హరి, లక్ష్మీ నరసు, రంగనాథం, అచ్యుత్ చౌదరి, శ్రీనివాస నాయక్,వెంకటేష్, లక్ష్మీపతి తో పాటు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు


**సీతారామపురం మే 22 సూర్య న్యూస్ :** హనుమాన్ జయంతి వేడుకలు గురువారం మండలంలోని సీతారామ పురం, ఓగూరు వాండ్ల పల్లి,మారంరెడ్డి పల్లి, దేవి శెట్టిపల్లి తదితర గ్రామాల్లో ఘనంగా జరిగాయి. ఆయా గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలకు స్వామివారి ఊరేగింపుకు భక్తులు అధిక సంఖ్యలో



పాల్గొన్నారు. ఆయా దేవాలయాల్లో రాజకీయ అధికార ప్రముఖులు ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. నాటక ప్రదర్శనలు, సాంస్కృతిక, జానపద కార్యక్రమాలను నిర్వహించారు.

## ఖరీఫ్ సీజన్‌లో నాణ్యమైన ప్రత్తి విత్తనాలు అందించాలి : గడ్డం నారాయణ రెడ్డి

**నందవరం మే 22 సూర్య న్యూస్:** రాష్ట్రంలో ఖరీఫ్ సాగు సీజన్ లో పత్తి సాగు విస్తృతంగా ఉండే అవకాశం ఉన్నందున, రైతులకు నాణ్యమైన విత్తనాలు



అందించాలని,వైసీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం నారాయణ రెడ్డి అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. రాష్ట్రవ్యాప్తంగా రైతులు పత్తి సాగుపై దృష్టి కేంద్రీకరిస్తుండగా, మార్కెట్‌లో నకిలీ విత్తనాల ప్రవేశాన్ని నిరోధించేందుకు ప్రభుత్వమే కార్యాచరణ రూపొందించి,నాణ్యమైన విత్తనాల సరఫరా ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థల ద్వారానే అందించాలని, విత్తనాల సరఫరా ప్రాంతాల్లో వ్యవసాయ చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని, విత్తన నాణ్యతపై స్థానిక వ్యవసాయ అధికారులచే నిరంతర తనిఖీలు చేపట్టాలని అన్నారు.విత్తన విక్రయాలు అధిక ధరలకు విక్రయించ కుండ చూడాలని, అదే విధంగా ఖరీఫ్ పంటల సాగుకు అవసరమైన ఎరువులు, రసాయనిక మందులు తదితర వ్యవసాయ ఇన్‌పుట్స్ కొరత లేకుండా రాష్ట్ర ప్రభుత్వం తగినంత ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.

## జాతీయస్థాయికి ఎంపికైన ఊషు క్రీడాకారులను అభినందించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు

**చిలకలూరిపేట మే 22సూర్య న్యూస్ :** పట్టణములో సి.ఆర్ క్లబ్ నందు నడుపబడుతున్న న్యూ షావోలిన్ కుంగూ ఫు అకాడమీ విద్యార్థులు రాష్ట్రస్థాయి ఊషు పోటీల్లో విజేతలుగా నిలిచి జూన్ నెలలో జైపూర్లో జరగనున్న జాతీయస్థాయికి ఉషు పోటీలకు ఎంపికయిన విద్యార్థులను శాసన సభ్యులు మాజీ మంత్రివ ర్యులు ప్రత్తిపాటి పుల్లారావు అభినందించారు. ప్రతి తల్లిదండ్రులు



మార్షల్ ఆర్ట్స్ గురించి తెలుసుకొని విద్యార్థినీ విద్యార్థులు సెల్ఫ్ డిఫన్స్ లో అలాగే ప్రభుత్వంచే గుర్తించబడిన ఆటల పోటీల్లో పాల్గొనే విధంగా తీర్చిదిద్దాలని కోరారు. ఏ.పి డిప్యూటి సి.యం పవన్ కళ్యాణ్ కూడా అనేక సందర్భాల్లో ఆడపిల్లలపై ఈ సమాజంలో జరుగుతున్న దాడుల నుండి రక్షణ కొరకు ఆడపిల్లలకు, మహిళలకు కుంగ్ ఫు , కరాటే, ఉషు విద్యలు నేర్పించాలని సూచించిన విషయాన్ని గుర్తుచేశారు. అలాగే మన చిలకలూరిపేట పట్టణంలో ప్రభుత్వంచే గుర్తించబడినటువంటి ఊషు క్రీడను మన పల్నాడు జిల్లా తరుపున మన స్థానిక సి.ఆర్ క్లబ్లో నేర్పిస్తున్న న్యూ షావోలిన్ కుంగూ ఫు అకాడమీ మాస్టర్స్. వీరు ఉచితముగా మార్షల్ ఆర్ట్స్ లో 9 సవత్సరములుగా శిక్షణ ఇవ్వడం చాలా హర్షించదగ్గ విషయం, విరిని ప్రోత్సహించి,అందరిస్తున్నన్యూ షావోలిన్ కుంగూ ఫు అకాడమీ గౌరవ అధ్యక్షులు మద్దుల వెంకట కోటయ్యని అభినందించారు అలాగూనే జాతీయ స్థాయికి వెళుతున్న బత్తుల విక్రమ్, పాలపాటి నాగరాజు, షేక్ రబ్బాని,యం.మ్ దుర్గ ప్రసాద్, బత్తుల అభి, షేక్.తన్విర్, జి.గగన్... విద్యార్థులకు స్టేట్ మెడల్స్ అందజేశి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అకాడమీ చీఫ్ యస్.కె.దరియా వలి, మాస్టర్ యడ్ల సురేష్,కుర్చేటి బ్రహ్మయ్య, కాకి ప్రసాద్, బ్లాక్ బెల్టర్స్సుకేత్,ఖమృద్దీన్,పాల్గొన్నారు.

## మండల వైసీపీ కన్వీనర్‌గా పగడాల వెంకటేష్



**గోరంట్ల మే 22 సూర్య న్యూస్ :** వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ గోరంట్ల మండల కన్వీనర్ గా పగడాల వెంకటేష్ ను ఏకగ్రీవంగా నియమిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు అందినట్లు తెలిపారు, అలాగే తన ఎంపికకు రాష్ట్ర మాజీ మంత్రి, వైసీపీ సత్యసాయి జిల్లా అధ్యక్షురాలు %ఉ% పెనుకొండ నియోజకవర్గం ఇన్ చార్జ్ ఉషాశ్రీచరణ్ కృషితోనే తనకు అవకాశం వచ్చిందని, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ గోరంట్ల మండల కన్వీనర్ గా పగడాల వెంకటేష్ కృతజ్ఞతలు తెలిపారు,ఈ సందర్భంగా నూతనంగా నియమింపబడిన నూతన మండల కన్వీనర్ పగడాల వెంకటేష్ కి వైసీపీ నాయకులు, కార్యకర్తలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ కోట వరాంగినయ్య స్వామిని దర్శించుకున్న యువ నాయకుడు ఈశ్వర్

**పామిడి మే 22 సూర్య న్యూస్** హనుమాన్ జయంతి సందర్భంగా పలు ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక అభిషేకాలు అర్చనలు చేశారు అందులో భాగంగానే పామిడి పట్టణంలో ఉన్నటువంటి శ్రీ కోట వరాంజనేయ స్వామి ని పామిడి మండల




ఇన్చార్జి ఈశ్వర్ స్వామివారిని దర్శించుకున్నారు అనంతరం ఇంచార్జ్ ఈశ్వర్ ని కమిటీ సభ్యులు సన్మానించారు పామిడి మండల ఇన్చార్జి ఈశ్వర్ మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో ఉండే రైతులు ప్రజలు అందరూ సుఖసంతోషాంగా ఉండాలని వేడుకున్నాం ఎందుకంటే ఈ నియోజకవర్గంలో అతి తక్కువ సమయంలో మమ్మల్ని నమ్మి మాతో పాటు తెలుగుదేశం పార్టీని నమ్మి ఓట్లు వేసి అఖండ మెజారిటీతో గెలిపి చారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భక్తాదులు కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యప్రభ

**జనసేన నాయకులు అచ్చే వీరబాబు,అచ్చే గోవింద్ ఆధ్వర్యంలో శిబిరం ఏర్పాటు**

**జగ్గంపేట/ ఏలేశ్వరం మే 22సూర్య న్యూస్:** గ్రామీణ ప్రాంతమైన సిరిపురంలో జనసేన నాయకులు అచ్చే వీరబాబు,అచ్చే గోవింద్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా అన్నారు.కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం సిరిపురం గ్రామంలో మండల ఉపాధ్యక్షుడు అచ్చే వీరబాబు,అచ్చే గోవింద్ ఆధ్వర్యంలో కిరణ్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో గురువారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే సత్యప్రభ ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించేందుకు వైద్య శిబిరాలు దోహదపడతాయని ఎమ్మెల్యే సత్యప్రభ తెలిపారు.ఈ శిబిరంలో కిరణ్ కంటి ఆసుపత్రి వైద్య బృందం 160 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు.వీరిలో 30 మందిని శస్త్ర చికిత్స నిమిత్తం సోమవారం కిరణ్ కంటి ఆసుపత్రికి పంపిస్తున్నట్లు నిర్వాహకులు అచ్చే వీరబాబు,అచ్చే గోవిందు





తెలిపారు.ఈ సందర్భంగా జనసేన నాయకులు అచ్చే వీరబాబు,అచ్చే గోవిందు మాట్లాడుతూ తమ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కిరణ్ కంటి ఆసుపత్రి వారు రోగులందరికీ ఉచితంగా చికిత్స, రవాణా, మందులు,భోజన వసతి కల్పిస్తారని,శస్త్రచికిత్స అనంతరం పాలోఆప్ ట్రీట్మెంట్ కూడా నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి పెంట కోట మోహన్,జిల్లా సంయుక్త కార్యదర్శి దాసం శేషారావు, గంగిరెడ్ల మణికంత,పలివెల వెంకటేష్,మాజీ ఎంపీటీసీ వనుమ్ మంగ,ధనేకుల వీరభద్రం,జనసైనికులు సాగి వెంకటరమణ, సింగులూరి నాని,గోగుల అఖిల్ తెలిపారు.

# జనసేన సభ్యత్వ కార్డుల పంపిణీ

**సీతారామపురం మే 22 సూర్య న్యూస్ :** సీతారామపురం పంచాయతీ పరిధిలోని జనసేన కార్యకర్తలకు జనసేన క్రియాశీలక సభ్యత్వ కార్డులను నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ మెంబర్ జనసేన నియోజకవర్గ నాయకుడు బోగినేని కాశీ రావు, మండల జనసేన నాయకుడు భోగి నాని కాశి రత్తయ్య (గాంధీ) లు పంపిణీ చేశారు. కార్యకర్తల శ్రేయస్సే ధ్యేయంగా జనసేన పార్టీ ఎల్లప్పుడూ ముందు ఉంటుందని, ప్రతి జనసేన కార్యకర్తకు 5 లక్షల జీవిత భీమా 50 వేల ప్రమాద భీమా అందించేలా అవకాశాలను జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పొందుపరిచారన్నారు. ప్రతి జనసేన కార్యకర్త కుటుంబానికి జనసేన పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. ప్రతి కార్యకర్త జన సైనికుడిగా మారి గ్రామస్థాయి నుండి జనసేన పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు తోట జగదీష్, తోట నవీన్, దూదేకుల సుభాని, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## నూతన ఎంపీడీవో ను మర్యాదపూర్వకంగా కలిసిన
# జనసేన జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యుడు రామకుర్తి నరసింహ




**జగ్గంపేట మే 22సూర్య న్యూస్:** జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం బదిలీపై వచ్చిన ఎంపీడీవోను రామకుర్తి నరసింహ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీడీవో ను నరసింహ మాట్లాడుతూ ప్రజలకు మంచి సహాయ సహకారాలు అందించాలని జనసేన జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు రామకుర్తి నరసింహ తెలియజేశారు.

## వాడపల్లి వెంకన్నను దర్శించుకున్న
# మంత్రి అచ్చేం నాయుడు

**వాడపల్లి వెంకన్న ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తాం రాష్ట్ర మంత్రి అచ్చేం నాయుడు**

**కోనసీమ/ఆత్రేయపురం మే 22సూర్య న్యూస్:** కోనసీమ తిరుమలగా, ఏడు శనివారాల వెంకన్నగా ప్రసిద్ధి చెందిన ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, త్వరలోనే ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇన్చార్జి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. గురువారం జిల్లా పర్యటనకు వచ్చిన ఆయనకు రావులపాలెం టీడీపీ క్యాంపు కార్యాలయం వద్ద కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, పార్టీ నాయకులతో కలిసి ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే సత్యానందరావుతో కలిసి వాడపల్లి వేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. వారికి దేవస్థానం కార్యనిర్వహణాధికారి, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు ఆధ్వర్యంలో అర్చకులు, సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో రూ. 38 లక్షలతో నిర్మించే రథ శాలకు మంత్రి శంఖుస్థాపన చేసారు. ఈ సందర్భంగా మంత్రి నాయుడు మాట్లాడుతూ ఏడు వారాలు ఏడు ప్రదక్షిణాలు ఏడు శనివారాలు ఎంతో నమ్మకంగా భక్తులు అత్యధిక సంఖ్యలో వచ్చి వెంకటేశ్వర స్వామి దర్శించుకుంటున్నారని. ఇటువంటి మహిమగల ఆలయాలను ఆ వెంకటేశ్వర స్వామి దయవల్ల కూటమి ప్రభుత్వంలో మరింత అభివృద్ధి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కూ టమి నాయకులు కోనసీమ జిల్లా నీటి వైస్ ప్రెసిడెంట్ అరుటూరు నరసింహారావు,ఆత్రేయపురం మండల పార్టీ అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు గబ్బర్ సింగ్, లోల్ల సర్పంచ్ కాయల జగన్నాథం, గుత్తుల పట్టాభి రామారావు, చిలువూరు సతీష్ రాజు, రామకృష్ణారాజు బాబు, అధికారులు కొత్తపేట ఆర్డిఓ శ్రీకర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## కొంగరమల్లయ్య గట్టు
# మైనింగ్ అక్రమాలపై విచారణ



**జగ్గయ్యపేట మే22 సూర్య న్యూస్ :** 65 వ నెంబర్ జాతీయ రహదారి పక్కన వత్సవాయి మండలం భీమవరం వద్ద కొంగర మల్లయ్య గట్టు గత కొన్నేళ్లుగా అక్రమ మైనింగ్ అడ్డాగా మారింది. యథేచ్ఛగా ఎవరికి అందినంత మట్టిని వారు దోచుకున్నారు. ఈ విషయంపై మీడియాలో పలు కథనాలు వెల్లువెత్తాయి. ఎట్టకేలకు దీనిపై విచారణకు అధికారులు గురువారం గట్టు వద్దకు వచ్చారు. ఏఆర్సిసి డిప్యూటీ కలెక్టర్ పోసి బాబు,రూరల్ తాసిల్దార్ సుగుణ మరియు మైనింగ్ డిపార్ట్మెంట్ ఉన్నతాధికారులు మైనింగ్ జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు.

# మండల స్థాయి కమిటీ సమావేశం

**తుగ్గలి మే 22సూర్య న్యూస్ :** మండల స్థాయి కమిటీ సమావేశం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. 2025 మే 21 నుండి జూన్ 21వ తేదీ వరకు నిర్వహించు యోగాంధ్ర మాసము లో నిర్వహించవలసిన కార్యక్రమముల గురించి తుగ్గలి మండల అభివృద్ధి అధికారి విశ్వమోహన్,మండల రెవెన్యూ అధికారి రమాదేవి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. మండలంలో యోగాలో పాల్గొనే ప్రజలు దగ్గర నుండి రిజిస్ట్రేషన్ చేయించుట గురించి చర్చించడం జరిగింది. జూన్ 21వ తేదీ నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవం నాడు యోగా కార్యక్రమంలో తుగ్గలి మండలం నుండి అత్యధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని,కార్యక్రమము విజయవంతం చేయటానికి తీసుకోవడం చర్యల గురించి వివరించడం అయినది. ఈ సమావేశము ఈ కార్యక్రమంలో, డిప్యూటీ తహసిల్దార్ నాగరాజు, ఈఓఆర్డి శ్రీహరి,సూపర్డెంట్ ఎస్ఎం భాష,ఏపీఎం రాధాకృష్ణ, ఏపీవో హేమ సుందర్,ఐసిడిఎస్ సూపర్వైజర్లు త్రివేణి,అంబిక పోలీసు హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు తదితరులు పాల్గొనడం అయినది.



# యోగ ఆంధ్రా యాప్ లో 7లక్షల మందిని రిజిస్టర్ చేయించండి

**ప్రతి మండలంలో 200 మంది యోగ శిక్షకులుగా శిక్షణ ఇవ్వాలి...జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల మే 22 సూర్య న్యూస్ :** మానవ దైనందిన జీవితంలో యోగాకు అత్యధిక ప్రాముఖ్యత ఉన్నట్లు ఐక్యరాజ్యసమితి ధ్రువీకరించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం యోగా కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యత నిచ్చిందని... ఈ మేరకు ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలను ముమ్మరంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి జిల్లా, మండల స్థాయి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో యోగ ఆంధ్రా - 2025 కార్యక్రమాల అమలుపై ఎంపిడిఓలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, స్పెషల్ ఆఫీసర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ దైనందిన జీవితంలో ఆరోగ్య పరిరక్షణకు యోగ ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన తీసుకొస్తూ కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వం సూచించిందన్నారు. ఈ మేరకు జిల్లాలో 7 లక్షల మందిని యోగ ఆంధ్రా యాప్ ఈ నెల 27వ తేదిలోగా నమోదు చేయించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 2014లో ఐకారాజ్య సమితి జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించేలా తీర్మానం చేయడం జరిగిందన్నారు. అప్పటినుంచి ప్రతి సంవత్సరం జూన్ 21వ తేది నుండి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ఈ సంవత్సరం జూన్ 21వ తేదీన వైజాగ్ లో జరిగే అంతర్జాతీయ యోగా కార్యక్రమంలో ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొంటారన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 21వ తేది నుండి ఒక నెల రోజుల పాటు యోగాంధ్ర మాసోత్సవ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. జిల్లా నుండి గుర్తించిన యోగ గురువులు, శిక్షకులకు ఢిల్లీలోని మొరార్జీ దేశాయ్ యోగ ఇన్స్టిట్యూట్ నుండి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ పొందిన శిక్షకులు మండల స్థాయిలో 200 మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని... ఈ అంశంలో మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు, తహశీల్దార్లు, స్పెషల్ ఆఫీసర్లు, ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మున్సిపల్ పట్టణాల్లో జన సంచారం అధికంగా ఉన్న ప్రాంతాల్లో యోగా నేపథ్యానికి సంబంధించి ఆకర్షణీయమైన పెయింటింగ్స్ వేయించాలని మున్సిపల్ కమీషనర్లను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా 4 పర్యాటక ప్రాంతాల్లో కూడా యోగ ఆంధ్రా కార్యక్రమాలు నిర్వహించాలని... అందులో శ్రీశైలం దేవస్థానం ప్రాంగణంలో మే 31వ తేదిన, జూన్ 7వ తేదీన మహానంది దేవస్థానం ప్రాంగణంలో, జూన్ 13వ తేదీన బెల్లుం గుహల వద్ద, జూన్ 20వ తేదీన పచ్చర్ల జంగిల్ క్యాంప్ లో యోగా నిర్వహణ కార్యక్రమాలకు సంబంధించిన అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా జిల్లా కేంద్రంలో జూన్ 16వ తేదీన 5 వేల మంది విద్యార్థులతో యోగ కార్యక్రమం చేపట్టేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ కలెక్టర్ ఆదేశించారు. జూన్ 8వ తేదీన కూడా 75 సంవత్సరాలు పైబడిన వారిని కూడా యోగ ఆంధ్రా కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలని సాంఘిక సంక్షేమ, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ అధికారి కలెక్టర్ ఆదేశించారు. అంతేకాకుండా ఈ 26వ తేది నుండి 30వ తేది వరకు గ్రామ స్థాయిలో యోగ ఫర్ ఆల్ కాన్సెప్ట్ పై పోటీలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. పోటీలో గెలుపొందిన విజేతలను జూన్ 2వ తేది నుండి 7వ తేది వరకు మండల స్థాయి జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. మండల స్థాయిలో గెలుపొందినవారు జిల్లా స్థాయిలో జూన్ 9వ తేది నుండి 14వ తేది వరకు జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. జిల్లాస్థాయిలో గెలుపొందిన వారు విశాఖపట్నంలో ప్రధానమంత్రి పాల్గొనే కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద యోగ ఆంధ్రా-2025 కు సంబంధించి పోస్టర్లను ఏర్పాటు చేసేలా చూడాలన్నారు.







# లే అవుట్ పరిశీలించిన ఆర్డీవో వంశీకృష్ణ



**కొడవలూరు మే 22 సూర్య న్యూస్:** మండల కేంద్రమైన కొడవలూరు లోని లే అవుట్ ను కావలి ఆర్డీవో వంశీకృష్ణ గురువారం నాడు పరిశీలించారు. లే అవుట్ లలో ఇల్లులు నిర్మించుకోకుండా ఖాళీగా ఉన్న ప్లాట్లను ఆయన పరిశీలించారు. ఖాళీగా ఉన్న ప్లాట్లను ఇండ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి కేటాయిస్తామన్నారు. ఆయన వెంట కొడవలూరు తాసిల్దార్ స్ఫూర్తి రెడ్డి, హౌసింగ్ ఏఈ ముక్తార్ బాషా, ఈఆర్ఓ శ్రీనివాసులు ఉన్నారు.

## మండల కేంద్రంలో ఘనంగా
# హనుమాన్ జయంతి వేడుకలు

**హొలగుంద మే 22 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక కోట ఆంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలను భక్తులు అంగరంగ వైభవంగా జరిపారు. హనుమాన్ జయంతి ఉత్సవాలను తిరుపతి తీతిదే దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఉదయాన్నే భక్తులు ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిపి స్వామివారికి ఆకు పూజ, కుంకుమార్చన బండారార్చన, తదితర, పూజలను జరిపి ధూప దీప నైవేద్యాలతో హనుమంతుని పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ గావించి జయంతి వేడుకలలో మహిళలు చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ సేవా సమితి భక్తజన బృందం, మరియు భక్తులు, హిందూ ధర్మ ప్రచార సమితి సభ్యులు, తితిదే దేవాదాయ శాఖ సభ్యులు పాల్గొన్నారు.



# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**రుద్రవరం మే 22 సూర్య న్యూస్** మండల కేంద్రం రుద్రవరం లోని శ్రీ ప్రతాపరుద్ర ఆంజనేయ స్వామి దేవస్థానంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి అభిషేకం, విశిష్ట అలంకరణ, మహా మంగళహారతి, హెూమాది కార్యక్రమాలు చేపట్టారు. సాయంత్రం ఆలయము నుంచి పట్టణ పురవీధుల గుండా హనుమాన్ శోభాయాత్ర నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలన్నీ ఆలయ అర్చకులు వారణాసి గోపి శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులందరికీ మూడు పూటల అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.





## హనుమాన్ జయంతి సందర్భంగా
# అన్నదాన కార్యక్రమం

**శింగనమల మే 22సూర్య న్యూస్ :** మండలం లో మరవకొమ్మ క్రాసులో వెలసిన అతి పురాతనమైన శ్రీ మరవ ఆంజనేయస్వామి దేవస్థానంలో హనుమాన్ జయంతి మహోత్సవంను భక్తబృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం 8 గంటల నుండి ఆంజనేయ స్వామి వారికీ ప్రత్యేక అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజలలో ఎంపీడీ భాస్కర్ ,సీహెచ్ సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రోహిత్ ,డాక్టర్ ఆంజనేయులు నాయక్,మరియు వివిధ శాఖల అధికారులు,మండల ప్రజలు, స్వామి వారి భక్తాదులు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం పూజలలో పాల్గొన్న భక్తాదులకు తీర్థ ప్రసాదాలు అందించిడంతో పాటు ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.





# ఆత్రేయపురంలో కల్తీ నెయ్యి కలకలం

**ఆత్రేయపురం కల్తీ నెయ్యి వ్యవహారంపై స్థానికులు అధికారులకు సమాచారం**

**101 నెయ్యి ప్యాకెట్లను స్వాధీనం పరుచుకున్న ఫుడ్ సేఫ్టీ అధికారి శ్రీకాంత్ చౌదరి**








**కోనసీమ /ఆత్రేయపురం మే 22సూర్య న్యూస్ :** ఆత్రేయపురం పూతరేకులు అంటే తెలుగు రాష్ట్రాలకు ఎంతో ప్రత్యేకత ఉంది. అటువంటి ఆత్రేయపురం పూతరేకులు పేరును కొంతమంది కల్తీ నెయ్యి వ్యవహారంతో కొంతమంది వ్యాపారస్తులకు చెడ్డ పేరును తెస్తుంది. వివరాల్లోకి వెళితే ఒక వ్యాపారస్తులు కల్తీనయ్యి విక్రయిస్తున్నాడు అంటూ స్థానికులకు అనుమానం రావడంతో సంబంధ అధికారులకు సమాచారం అందించి కల్తీ నెయ్యి విక్కరిస్తున్న వ్యక్తిని పట్టించారు. ఆత్రేయపురం మండలం ఆత్రేయపురం పూతరేకుల కల్తీ నెయ్యి వ్యవహారంపై అధికారులు బుధవారం దాడులు చేశారు. శ్రీలక్ష్మి డ్రైఫ్రూట్స్ షాపులో 101 కేజీల నెయ్యి ప్యాకెట్లు ఉన్నట్లు స్థానికులు పోలీసులకు రెవెన్యూ సిబ్బందికి సమాచారం అందించి ఫుడ్ సేఫ్టీ అధికారులకు అప్పగించారు. అధికారులు స్వాధీను పరుచుకుని, గురువారం ఫుడ్ సేఫ్టీ అధికారులను పిలిచి స్వాధీనపరుచుకున్న నెయ్యి ప్యాకెట్లను పోలీసులు ఫుడ్ సేఫ్టీ అధికారి శ్రీకాంత్ చౌదరికి అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన సంబంధిత షాపును పరిశీలించారు. అలాగే ఆయన మీడియాతో మాట్లాడారు. స్వాధీనపరుచుకున్న నెయ్యి ప్యాకెట్లను ల్యాబ్ టెస్టులకు పంపుతున్నట్లు ఆయన తెలిపారు. నాలుగు నెలల కిందట ఇదే ఆత్రేయపురంలో కల్తీ నెయ్యి గుర్తించి వారిపై చట్టపరి చర్యలు చేపట్టామని ఆయన వివరించారు. ఇదే తరహాలో ఈ ప్యాకెట్లను విక్కరిస్తున్న వారు కల్తీ నెయ్యి చేస్తున్నట్లు తెలిస్తే, కఠినమైన చర్యలు ఉంటాయన్నారు. ప్రజల ఆరోగ్యం పట్ల చెలగాటం ఆడుతున్న వారిని ఉపేక్షించేది లేదన్నారు. ఫుడ్ చెకప్ ల్యాబ్ నుండి టెస్టు రాగానే కల్తీ నెయ్యికి పాల్పడుతున్న సంబంధం వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని శ్రీకాంత్ తెలిపారు.

సూర్య


శుక్రవారం 23 మే, 2025

### బిసి రైతు పోతుల రాజు చెందిన పొలం ఆయుర్వేద కళాశాల నిర్వాహకులు డా.వెంకటేశులు భూకబ్జా పై

# తహసీల్దార్ ఎండార్స్మెంట్ జారీ

**రెవెన్యూ సదస్సుల విచారణ లో భూ ఆక్రమణ తేల్చిన రెవెన్యూ అధికారులు**

**గుంతకల్లు మే 22 సూర్య న్యూస్ :** బీసీ కులానికి చెందిన వ్యవసాయ రైతు స్వర్గీయ పోతుల రాజు కు చెందిన వ్యవసాయ పొలం సర్వేనెంబర్ 63 నందు దాదాపుగా ఒక




ఎకరం పైగా ఆయుర్వేద కళాశాలకు చెందిన డాక్టర్ వెంకటేశ్వర చౌదరి మరియు గోపాల్ ఎటువంటి డాక్యుమెంట్ లేకుండా భూమిని ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టిన విషయం ఎన్నో సంవత్సరాలుగా పోతుల రాజు రెవెన్యూ అధికారులు చుట్టూ తిరిగి దీని విషయంపై విచారణ జరిపి వాస్తవది నివేదిక ఇవ్వవలెనని విన్నవించుకోవడం జరిగినది. అయితే ఆనాటి అధికారులు పట్టించుకోకుండా పోలీస్ అధికారులు అప్పటి రెవెన్యూ అధికారులు పోతల రాజు కుటుంబానికి న్యాయం చేయకపోగా బైండోవర్ కేసులు, సివిల్ కేసులు నమోదు చేయించి ఇబ్బందులకు గురి చేశారు.భూ కబ్జాదారులు కుల, ఆర్థిక , అధికార బలమును అడ్డం పెట్టుకొని అధికారులను తప్పుదారి పట్టిస్తూ సరైన భూమికి సంబంధించిన కొలతలు లేకుండా అక్రమ నిర్మాణాలు నిర్మిస్తూ ,దౌర్జన్యానికి పాల్పడుతూ వస్తున్న విషయాన్ని రైతు కుటుంబం అధికారులకు తెలియజేశారు. అయితే ఇటీవల ప్రభుత్వం రెవెన్యూ సదస్సులలో ముఖ్యమంత్రి కి, రెవిన్యూ మంత్రి కి తెలియజేసి న్యాయం చేయాలని అర్జీ పెట్టుకోవడం జరిగినది. దీనిపైన వాస్తవం నివేదిక ఇవ్వాలని కలెక్టర్ నుండి ఆదేశాలు రావడంతో తహసీల్దార్ పొలంలోకి వెళ్లి పరిశీలించి, విచారించి ఎండార్స్మెంట్ రూపంలో సంబంధిత అధికారులకు, బాధితులకు అందజేయడమైనది. దీనిపై రాష్ట్రవ్యాప్తంగా బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనార్టీ వర్గాలకు చెందిన సంఘాలు పోరాడిన విషయం తెలిసినదే అయితే బాధితుడు సందే పోతుల రాజు ఇటీవల దీనిపై మానసిక క్షోభకు గురి అయ్యి చనిపోవడం జరిగినది. ఏది ఏమైనా వాస్తవ నివేదికను అందజేసిన రెవెన్యూ అధికారులకు పోతల రాజు కుటుంబం ధన్యవాదాలు తెలియజేయడమైనదనీ దీనిపై హైకోర్టుకు వెళ్లి తగిన న్యాయం పొందగలమని తెలియజేశారు.

### అగ్రో చైర్మన్‌గా సుబ్బారాయుడు

# బాధ్యతలు స్వీకరణ

**కావలి మే 22 సూర్య న్యూస్ :** అగ్రో చైర్మన్ గా మాలేపాటి సుబ్బా నాయుడు గురువారం విజయవాడలో బాధ్యతలు స్వీకరించారు 40 సంవత్సరాల రాజకీయ చరిత్ర కలిగిన



మాలేపాటి సుబ్బానాయుడు మంచి పదవి వరించింది అంటూ పలువురు హర్షం వ్యక్తం చేశారు.అలాగేఆగ్రోస్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన మాలెపాటి సుబ్బానాయుడు ని జిల్లా కు చెందిన పలువురు ప్రముఖులు అభినందించారు.క్రమశిక్షణ కలిగిన వ్యక్తి గా రైతు ప్రేమికుడిగా ఉన్న ఆయనను ఈ పదవికి ఎంపిక చేయడం సముచితం అని జలదంకి మాజీ జడ్ పి టి సి జయచంద్రారెడ్డి పేర్కొన్నారు. అనంతరం మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ తనకిచ్చిన ఈ పదవిని అంకితభావంతో నిలబెట్టుకోవడమే కాక రైతులకు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని ఎల్లవేళలా సేవలు అందిస్తానని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో అభినందనలు తెలిపిన వారిలో, మాజీ మండల ఉపాధ్యక్షుడు మధు, సీనియర్ జర్నలిస్టు జయప్రతాప్ రెడ్డి ,గుర్రం ప్రవీణ్ తదితరులు ఉన్నారు.


### రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలని

# ప్రత్యేక పూజలు

**ధైర్యానికి, వినయానికి ప్రతీక హనుమాన్**

**రాజమహేంద్రం, నిడదవోలు సహా పలు ప్రాంతాల్లో హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి దుర్గేష్**

**రాజమహేంద్రవరం /నిడదవోలు మే 22 సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి కందుల దుర్గేష్ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం





రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం కడియం మండలం కడియం, బుర్రిలంకలో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం నిడదవోలు నియోజకవర్గంలోని కానూరు, కానూరు అగ్రహారం, పెరవలి, ఖండవల్లి, ఉండ్రాజవరం తదితర ప్రాంతాల్లో నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణ మధ్య వేదాశీస్సులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో యువజన సంఘాలు ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ శ్రీ రాముడి బంటు అయిన ఆంజనేయస్వామి సమర్థుడైన కార్యసాధకుడు అని తెలిపారు. విఘ్నాలను ఎలా ఎదుర్కోవాలో, కష్ట సమయాల్లో ధైర్యంగా ఉంటూ విజయవంతంగా ఎలా అధిగమించాలో ఆంజనేయస్వామి చరిత్రను తెలుసుకుంటే బోధపడుతుందన్నారు. భక్తి, బలం, సేవకు చిహ్నమైన ఆంజనేయుడి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని, ప్రజలకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకున్నట్లు మంత్రి దుర్గేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆంజనేయుని కృపతో ప్రతి ఒక్కరికీ విజయం, ధైర్యం చేకూరాలని ప్రార్థించారు. భక్తి, ధైర్యం, సేవా తత్త్వం కలిగిన హనుమంతుడి తత్త్వం మన జీవన విధానంగా మారాలని సూచించారు. ఆపదలలో ఆవిర్భవించి భక్తులకు అండగా నిలిచే ఆంజనేయస్వామిని స్మరించుకుందామని పిలుపునిచ్చారు.

### జిల్లాలో మైనర్ ఇరిగేషన్ చెరువుల మరమ్మతులు, పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు

# ప్రతిపాదనలు రూపొందించండి

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలుమే 22 సూర్య న్యూస్ :** జిల్లాలో ఉన్న చిన్ననీటిపారుదల చెరువులకు సంబంధించి మరమ్మత్తులు, తదితర పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వాటర్ బాడీస్ కు సంబంధించిన రిపేర్, రెనొనోవేషన్, రెస్టోరేషన్ (ఆర్ ఆర్ ఆర్) స్కీం జిల్లా స్థాయి ఇంప్లిమెంటేషన్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆర్ఆర్ఆర్ స్కీం కింద చిన్న నీటి పారుదల చెరువులకు మరమ్మత్తులు, పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు అవకాశం ఉందన్నారు.. ఆర్ఆర్ఆర్ స్కీం ద్వారా కేంద్రం నుండి 60 శాతం, రాష్ట్రం నుండి 40 శాతం నిధులతో ఈ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు.. ఇందుకు సంబంధించి జిల్లాలో ఉన్న చిన్న నీటి పారుదల చెరువులకు మరమ్మత్తులు, పునరుద్ధరణ





పనులు చేపట్టేందుకు తగిన అంచనాలను రూపొందించాలని కలెక్టర్ జల వనరుల శాఖ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జలవనరుల శాఖ ఎస్ ఈ బాలచంద్రారెడ్డి, ఎమ్ఐ వర్క్స్ డివిజన్ ఈఈ శ్రీనివాసులు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ ఈ నాగేశ్వరరావు, గ్రౌండ్ వాటర్ డిడి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా మహానాడుకు జగ్గంపేట నియోజకవర్గం నుండి

# 1200 మంది తరలి వెళ్లిన టిడిపి నేతలు

**జగ్గంపేట మే 22 సూర్య న్యూస్:** కాకినాడ గోదావరి కళాక్షేత్రంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ అధ్యక్షతన నిర్వహించిన కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ



మహానాడుకు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో నాలుగు మండలాల నుంచి 1200 మంది తరలి వెళ్లారు. మహానాడు వేదికగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ రాజకీయ తీర్మానం ప్రవేశపెట్టి కార్యకర్తలను అన్ని విధాల ఆదుకునేందుకు ప్రత్యేక పథకాన్ని తీసుకురావాలని తీర్మానించారు. జగ్గంపేట నియోజకవర్గం ఎస్వీఎస్ అప్పలరాజు విద్యా, వైద్యం, పారిశ్రామిక అభివృద్ధిపై తీర్మానం ప్రవేశపెట్టగా గండేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల మోహనరావు ఇరిగేషన్ పై తీర్మానం ప్రవేశపెట్టగా వీటిని జిల్లా మహానాడు లో ఆమోదించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట నియోజకవర్గం నుండి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల టిడిపి అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జిలు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, తాజా మాజీ సర్పంచ్ లు, తాజా మాజీ ఎంపీటీసీలు, మహిళా శక్తి కమిటీ, టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.

# ఆలూరు జాబ్ మేళాకు విశేష స్పందన

**75 మందికి ఉపాధి కల్పన**



**ఆలూరు (రూరల్) మే 22 సూర్య న్యూస్:** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించిందని ప్రిన్సిపల్ రమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ జాబ్ మేళా నందు మొత్తం 201 మంది యువతీయువకులు మేళాలో పాల్గొన్నారని పేర్కొన్నారు. 12 కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి 75 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేశారని వారు తెలిపారు. అలాగే మునుముందు ఇలాంటి జాబ్ మేళాలకు నిరుద్యోగులు సద్వినియోగం చేసుకొని తమ కాళ్ళపై వారు నిలబడి ఉపాధిని పొందాలని కోరారు.

### హత్యాయత్నం కేసులో ముద్దాయికి...

# నాలుగు సంవత్సరాలు జైలు శిక్ష

**1500 రూపాయలు జరిమానా**

**తూర్పుగోదావరి/ దేవరపల్లి మే22సూర్య న్యూస్:** జిల్లా పోలీస్ సమాచారం మేరకు దేవరపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రంగరాయ కాలనీ బందపురం గ్రామానికి చెందిన షేక్ సయ్యద్



బాజీ, %వా/శీ% మదర్, వయసు 40 సంవత్సరాలు తన భార్య కాపురానికి రావట్లేదని కోపంతో దానికి కారణం తన బావమరిది అయిన షేక్ కరీముల్లా అని కత్తితో 2017 సంవత్సరంలో నరకగా ఫిర్యాది ఇచ్చిన రిపోర్ట్ మేరకు అప్పటి దేవరపల్లి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ అయినా వాసు దేవరపల్లి పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 222/2017 %ఖ/ం 307, 324 ఖూజ% కింద కేసు నమోదు చేయడం జరిగింది.సబ్ ఇన్స్పెక్టర్ వాసు దర్యాప్తు పూర్తి చేసి, అనంతరం కొవ్వూరు ప్రిన్సిపాల్ అసిస్టెంట్ సెషన్స్ కోర్ట్ నందు ఛార్జ్ షీట్ ఫైల్ చేయగా సాక్షుల విచారణ అనంతరం కేసు రుజువు కావడంతో ముద్దాయికి ఈరోజు 22. మే 2025. ప్రిన్సిపాల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జ్ వారైన జి.వి.ఎల్ సరస్వతి ముద్దాయి కి నాలుగు సంవత్సరాలు జైలు శిక్ష మరియు 1500 రూపాయలు జరిమానా విధించినారు.

# శనివారం జరిగే రక్తదాన శిబిరంలో పాల్గొనాలి

**తహశీల్దార్ షేక్ మొహమ్మద్ హుస్సేన్**

**చిలకలూరిపేట మే 22సూర్య న్యూస్** రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతీ ఒక్కరూ రక్తదానమునకు ముందుకు రావాలని రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షుడు,చిలకలూరిపేట తహశీల్దార్ షేక్ మొహమ్మద్ హుస్సేన్ కోరారు. తహశీల్దార్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో రక్త నిల్వలు తక్కువగా ఉన్నాయని తెలిపారు.ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా వివిధ తేదీలలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఇందులో భాగంగా శనివారం ఉదయం 10 గంటల నుంచి తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో



రెడ్‌క్రాస్ సంస్థ సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో క్షతగాత్రులకు రక్తం ఎంతో అవసరమవుతుందని, దాతల నుండి సేకరించిన రక్తాన్ని వారికి అందించి ఎంతో మంది ప్రాణాలను కాపాడుతున్నారన్నారు.

# జిల్లాలో యోగాంధ్ర క్యాంపెయిన్ విజయవంతంగా నిర్వహించాలి

**ప్రతి రోజు యోగా కు సంబంధించిన కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలి : జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు మే 22సూర్య న్యూస్ :** మే 22 నుండి జూన్ 21 వ తేది వరకు జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ నుండి యోగాంధ్ర క్యాంపెయిన్ అంశం పై స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 22 నుండి జూన్ 21 వ తేది వరకు





యోగాంధ్ర కార్యక్రమం పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించేలా ప్రతి రోజు యోగా కి సంబంధించిన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం జూన్ 22 వరకు ప్రతి రోజు ఒక జిల్లాలో ఒక థీమ్ తో స్టేట్ ఈవెంట్ యోగా సెషన్ ను నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. అందులో భాగంగా జూన్ 17 వ తేదీన కర్నూలు జిల్లాలో 5 వేల మంది పారిశుధ్య కార్మికులతో యోగా కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.అదే విధంగా జూన్ 8వ తేదీన కర్నూలు, ఆదోని, పత్తికొండ డివిజన్ లలోని 3 ప్రదేశాల్లో సీనియర్ సిటిజన్లతో యోగా కార్యక్రమాలను నిర్వహించాలని, అందుకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు.. అదే విధంగా పర్యాటక ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఇందులో భాగంగా కొండారెడ్డి బురుజు దగ్గర, ఓర్వకల్లు రాక్ గార్డెన్, నగర్ వనం, మంత్రాలయం లలో మే 30, జూన్ 5, జూన్ 12, జూన్ 18వ తేదీలలో ప్రత్యేక యోగా కార్యక్రమాలను నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు ఆర్డీఓ ను, డిఎఫ్ఓ ను, ఓర్వకల్లు ఎంపిడిఓ లను ఆదేశించారు..దాదాపు 1000 మందితో ఈ కార్యక్రమాలను నిర్వహించాల్సి ఉందని, అందు కోసం సంబంధిత మండలాల ఎంపిడిఓ లతో కో ఆర్డినేట్ చేసుకొని కార్యక్రమాలను నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రతి గ్రామంలో మే 26 నుండి మే 30 వ తేది వరకు ప్రతి గ్రామంలో వివిధ రకాల యోగా పోటీలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.పోటీల్లో ప్రజలు పాల్గొనేలా చూడాలన్నారు. జూన్ 2వ తేదీ నుండి 7 వ తేదీ వరకు మండల స్థాయిలో పోటీలు ఉంటాయన్నారు. జూన్ 9వ తేదీ నుండి 14 వ తేదీ వరకు జిల్లా స్థాయిలో పోటీలు డీఈఓ, డిఎస్డివో లు నిర్వహిస్తారన్నారు.. ఇక్కడ ప్రతిభ కనబరిచిన ఉత్తమ జట్లు రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్తాయన్నారు.జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున ప్రతి కేటగిరీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులను ఇవ్వడం జరుగుతుందన్నారు.యోగాకి సంబంధించిన రిజిస్ట్రేషన్లు ముమ్మరంగా జరగాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అన్నారు..స్వయం సహాయక సంఘాలు , విద్యార్థులు, ఉద్యోగులు, యువకులు, రైతులు అందరూ రిజిస్ట్రేషన్ చేసుకునేలా చూడాలన్నారు.. రిజిస్ట్రేషన్ అయిన వారందరూ జూన్ 21 వ తేదీన యోగాలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు.ట్రైనింగ్ లో భాగంగా ప్రతి గ్రామానికి ఒక ట్రైనర్ ఉండాలన్నారు. 500 వరకు గ్రామాలు ఉన్నాయని 500 మంది ట్రైనర్ లను గుర్తించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మే 24, 25 తేదీలలో మాస్టర్ ట్రైనర్లకి జిల్లాలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.. మే 27 నుండి 31 వరకు మండల స్థాయిలో ట్రైనర్లకు శిక్షణ మే జరుగుతుందన్నారు.. గ్రామ స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు జూన్ 3 వ తేది నుండి 18 వ తేది 3 ఫేజ్ లలో జరుగుతాయన్నారు.. శిక్షణ కార్యక్రమాలను డిఈవో, డిఎస్డివోలు నిర్వహిస్తారన్నారు... మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలను ఎంపిడిఓ, మండల టీం లు నిర్వహిస్తారన్నారు. గ్రామ స్థాయిలో విలేజ్ టీం లు నిర్వహిస్తారన్నారు. జూన్ 21వ తేది జాతీయ యోగ దినోత్సవం లో ప్రజలు ఎక్కువ మంది పాల్గొనే అవకాశం ఉన్నందున అందుకు అనువైన వేదికనుగుర్తించాలన్నారు. కర్నూలు నగరం లో ప్రతి రోజూ యోగా నిర్వహించేందుకు ఒక రోడ్డు ను గుర్తించాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.ఈ నెల రోజుల పాటు యోగాంధ్ర క్యాంపెయిన్ ను జిల్లాలో విజయవంతంగా నిర్వహించేలా అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలని కలెక్టర్ ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్సో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు ఆర్డీవో సందీప్, పత్తికొండ ఆర్డీఓ భరత్, అన్ని మండలాల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## హనుమాన్ జయంతి సందర్భంగా ప్రధాని మోదీకి శతాయుష్షుతో...

# ఆయురారోగ్యాలు కలగాలని పూజలు

### భారతీయ జనతా పార్టీ నియోజవర్గం ఇంచార్జ్ నీరుకొండ

**తూర్పుగోదావరి/ కోరుకొండ మే 22సూర్య న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా కోరుకొండలో హనుమాన్ జయంతిని







భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజానగరం నియోజవర్గ బీజేపీ ఇంచార్జి నీరుకొండ వీరన్న చౌదరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి అభిషేకం, సింధూరాభిషేకం, తమలపాకుల పూజ, విశేషాలంకరణలు చేయడం జరిగింది. అనంతరం స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారుల ఆధ్వర్యంలో పంచకుండాత్మక హనుమత్ కవచ హవనం, యజ్ఞాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. తదాంతరం మీడియాతో మాట్లాడిన వీరన్న చౌదరి... "దేశానికి విశ్వనాయకుడైన మన ప్రధాని నరేంద్ర మోదీ వారికి శతాయుష్షుతో కూడిన ఆయురారోగ్యాలు కలగాలని హనుమంతుని ప్రార్థించాను. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి. ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని మరింత బలపరిచి, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్నదే మన లక్ష్యం" అని అన్నారు. ఈ వేడుకల్లో బిజెపి నాయకులు చీర్లల ఆదివిష్ణు, తగరంపూడి గణపతి, పచారి నరసింహమూర్తి, చింతల కన్నారావు, ఆలయ కమిటీ పాల్గొన్నారు.

## క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ కార్యక్రమంలో

# ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్

**రైల్వే కోడూరు మే 22 సూర్య న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని ఓబులవారిపల్లి మండలం కటికం వారి పల్లి లో గురువారం రైల్వేకోడూరు నియోజకవర్గ శాసనసభ్యులు జనసేన





పార్టీ ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ ముఖ్య అతిథిగా, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర ఆధ్వర్యంలో, జనసేన పార్టీ నాయకులు కటికం నాగేంద్ర పర్యవేక్షణలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కటికం వారి పల్లికి విచ్చేసిన ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ కు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం సుమారు 130 పైచిలుకు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ గుర్తింపు కార్డులను అలాగే జనసేన పార్టీ అధినేత ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులకు ఇచ్చిన సందేశాత్మక పత్రాన్ని క్రియాశీలక సభ్యులకు ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ అందజేశారు. క్రియాశీలక సభ్యత్వ ఇట్లు పంపిణీ కార్యక్రమం అనంతరం రైల్వే కోడూరు నియోజకవర్గ శాసనసభ్యులు, జనసేన పార్టీ ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కార్యకర్తల సంక్షేమం కోసం వారి యోగ క్షేమాల కొరకు సహృదయంతో ఆయన ఆలోచించి కార్యకర్తలు ఊహించని ఆపదలు వస్తే ఆర్థికంగా ఇబ్బందులు పడకూడదని జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులకు ఇన్సూరెన్స్ భరోసా కల్పించడం జరిగిందని ఇందులో భాగంగా రైల్వేకోడూరు నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు రెండు లక్షలకు పైగా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ప్రస్తుతం జనసేన పార్టీ సభ్యత్వ క్రియాశీలక కిట్ల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని కటికం వారి పల్లిలో కూడా గురువారం క్రియాశీలక సభ్యులకు అందించడం జరిగిందని ఆయన తెలియజేశారు. పార్టీలో ఏ కార్యకర్తకు ఏ ఆపద వచ్చినా ఆదుకునేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా నేను ఎప్పుడు అందుబాటులో ఉంటానని ఆయన తెలియజేశారు. అంతేకాకుండా కటికం వారి పల్లి గ్రామస్తులు పలు సమస్యలు తెలపడంతో త్వరితగతిన సంబంధిత అధికారులతో మాట్లాడి మీ సమస్యలు తీరుస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాయలసీమ ఎన్నికల జోనల్ కన్వీనర్లు జోగినేని మణి, పగడాల వెంకటేష్, జనసేన పార్టీ నాయకులు పగడాల చంద్రశేఖర్, మాదాసు నరసింహ, వర్ధన గారి ప్రసాద్, ముత్యాల కిషోర్, నాగోలు అమర్, గొబ్బూరు హరి, సువారపు హరిప్రసాద్ మరియు కటికం వారి పల్లి జనసేన పార్టీ నాయకులు కటికం చంద్రయ్య, కటికం రామచంద్ర, కటికం సుబ్రహ్మణ్యం, కటికం చలపతి, కటికం రఘు, అరిగెల శ్రీనివాసులు, అరిగెల సిద్ధయ్య, అరిగల వెంకటరమణ, తోట కళ్యాణ్ , మలినేని సూరి జనసేన పార్టీ మహిళా నాయకురాలు లీలావతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎండియు ఆపరేటర్లను

# కొనసాగించాలి

### జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ను కోరిన ఎండియు ఆపరేటర్లు

**హిందూపురంమే 22సూర్య న్యూస్:** స్థానిక తాసిల్దార్ కార్యాలయం నందు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ను ఎండియు ఆపరేటర్లు కలిసి తమను కొనసాగించాలని వినతి పత్రాన్ని



అందించడం జరిగింది ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మరియు ఎండియు ఆపరేటర్ల సంఘం జిల్లా అధ్యక్షులు చిరంజీవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హఠాత్తుగా నిర్ణయం తీసుకొని ఎండియు ఆపరేటర్లను షాక్ కు గురి చేసిందని ఈవిషయంలో ప్రభుత్వం పునరాలోచించి వారి పట్ల సానుకూలత వ్యక్తం చేయాలని తెలిపారు. ఎండియు ఆపరేటర్లును రోడ్డు పాలు కాకుండా వారిక అలాగే ఫైనాన్స్ లొ వాహనాలు తీసుకొని నడుపుతున్నారని ఏదైతే అగ్రిమెంట్ 2027 సంవత్సరం వరకు ప్రభుత్వం చేసుకున్నటువంటి అగ్రిమెంట్ ప్రకారం ఎండియు ఆపరేటర్లను కొనసాగించాలని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ కి వినతి పత్రం అందచేశారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఎండియు ఆపరేటర్లకు ఉపాధి కల్పించి న్యాయం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి మారుతి రెడ్డి, ఉపాధ్యక్షులు ముత్యాలప్ప, సహాయ కార్యదర్శి సిద్దగిరి సురేష్, ఎండియు ఆపరేటర్ల సంఘం ఉపాధ్యక్షులు జిల్లా జోబాబు, జిల్లా నాయకులు శ్రీనివాసులు, నాగరాజు, దాదు, వేణు, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ హనుమాన్ భక్తురాలును భారతదేశ సంస్కృతి,

# సాంప్రదాయాన్ని కాపాడుకుందాం

### యుద్ధ ధర్మాన్ని పాటించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ

**నంద్యాల మే 22సూర్య న్యూస్ :** తాను శ్రీ హనుమాన్ భక్తురాలునని భారత దేశ సంస్కృతి, సాంప్రదాయం కాపాడుకుంటూ భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడుపై ఉందనిఇటీవల భారత సైన్యం తీవ్రవాదులపై చేసిన యుద్ధం న్యాయ బద్దంగా ఉందని, భారత



ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ యుద్ధధర్మాన్ని పాటించారని, పాకిస్తాన్ ప్రజలకు హాని తలపెట్టకుండా, మన పై దాడిచేసి అమాయక పర్యాటకులను చంపిన ఉగ్రవాదులుల శిబిరాలు, ఉగ్రవాదులను మాత్రమే భారత సైన్యం హతమార్చిందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. గురువారం నంద్యాల టెక్కె మార్కెట్ యార్డ్ నుంచి వివేకానంద సర్కిల్ వరకు విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ల ఆధ్వర్యంలో శ్రీ హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శ్రీ హనుమాన్ శోభా యాత్ర వేలాది మంది హిందూవులతో వేడుకగా సాగింది. శ్రీ హనుమాన్ శోభయాత్రతో నంద్యాల నాగులకుంట రోడ్డు కాషాయ మయం అయింది. టెక్కె మార్కెట్ యార్డు ఆవరణలో శ్రీ హనుమంతుడి విగ్రహనికి విశేష పూజలు చేసి యాత్ర ను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ తానుశ్రీ ఆంజనేయ స్వామి భక్తురాలునని, నేను ప్రజా ప్రతినిధి అయినా నా ధర్మాన్ని నేను పాటిస్థానన్నారు. పుణ్య భూమి నాదేశం అని, భారతీయుడుగా పుట్టడం ఎన్నో జన్మల పుణ్య ఫలం అని, శ్రీరామచంద్రమూర్తి ఆదేశాలతో శ్రీ వీరాంజనేయుడు శ్రీ లంకలోకీ లంకా దహనం చేశారని విన్నాం, ఇప్పుడు కళ్ళారా చూస్తున్నాం, కారణజన్ముడు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. భారతీయులు ఏనాడు యుద్ధం కోరుకోరని, ప్రపంచశాంతినే కోరుకుంటారన్నారు. మన మహిళల సింధూరం తుడిచిన ఉగ్రవాదులకు మన మహిళా సైనికుల ద్వారానే తగిన బుద్ధి చెప్పడం జరిగిందని, అది భారతీయుల సత్తా, యుద్ధ ధర్మం అని ఆమె వివరించారు. నంద్యాల జిల్లా ప్రజల పై శ్రీ వీరాంజనేయస్వామి ఆశీస్సులు ఉండాలని, సకల దేవతలు మా జిల్లా ప్రజల ను చల్లగా ఉండేలా దీవించాలని ప్రార్థన చేస్తున్నామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఈ కార్యక్రమం లో విశ్వహిందూ పరిషత్ ఉత్తర భారత అధ్యక్షులు ధనికెళ్ళ సత్య రవి, దక్షిణ భారత వి హెచ్ పి అధ్యక్షులు విష్ణు వర్ధన్ రెడ్డి, వై ఎన్ రెడ్డి, మహేశ్వరరెడ్డి, ప్రతాప్ రెడ్డి, వెంకటసుబ్బయ్య, సీనియర్ న్యాయవాదులు వెదుర్ల రామచంద్ర రావు, తాతిరెడ్డి తులసి రెడ్డి, స్వామి శివ యోగేంద్ర సరస్వతి, శ్యాం సుందర్ లాల్, శ్రీనివాస్, మారుతీ కుమార్, తదితర హిందూ సంస్థల ప్రతినిధులు, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా కిష్టాపురం శ్రీఆంజనేయ స్వామి రథోత్సవం

**తుగ్గలి మే 22సూర్య న్యూస్ :** కిష్టాపురం కొండలలో వెలసిన కిష్టాపురం శ్రీఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలను వడ్ల కుటుంబం వారి ఆధ్వర్యంలో



ఘనంగా, భక్తిశ్రద్దలతో జరిగాయని పూజారి వడ్ల ప్రహళ్ళాదు తెలిపారు. గురువారం మండలకేంద్రమైన తుగ్గలిలో ఆయన మాట్లాడుతూ హనుమాన్ జయంతి వడ్ల కుటుంబం వారు కిష్టాపురం శ్రీఆంజనేయ స్వామి మూలముర్తికి పంచాంభృత అభిషేకాదులు నిర్వహించి, నూతన పట్టువస్త్రాలు, ఆభరణాలు ధరింపజేసి, వివిధ రకాల పూలమాలలతో సుందరంగా అలంకరణ చేసి, తమలపాకుల పూజలు, అర్చనలు చేసి మంగళహారతి ఇచ్చి, భక్తులకు తీర్థప్రసాదల వితరణ గావించారని తెలిపారు. ఉదయం పది గంటలకు కళశోత్సవము కార్యక్రమం నిర్వహించి, భక్తులకు అన్నప్రాసద వితరణ కార్యక్రమం నిర్వహించామన్నారు. సాయంత్రం కుంభోత్సవము నిర్వహించి, సుందరంగా అలంకరించిన రథాన్ని భక్తజనుల జై సీతారామ్ నినాదాలతో రథోత్సవము కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వామి వారి ప్రతిమను ట్రాక్టర్ పై వేంజేసి, తుగ్గలి గ్రామ ప్రధాన వీధులలో గ్రామోత్సవం నిర్వహించారు. రాత్రికి భజన పోటీలు నిర్వహించారు. ఈ వేడుకలలొ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తుగ్గలి పోలీసులు గట్టి బందొబస్తు నిర్వహించారు.

## ఆంధ్ర రాష్ట్రంలోని వాల్మీకులను...

# ఎస్టీ జాబితాలో చేర్చాలి

### - వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ

**ఆలూరు /దేవనకొండ మే 22 సూర్య న్యూస్:** ఆంధ్ర రాష్ట్రంలోని వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కర్నూలు పార్లమెంటు మినీ మహానాడు నందు వాల్మీకి కార్పొరేషన్



చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ కోరారు. ఈ సందర్భంగా కర్నూలు లోని మినీ మహానా డులో ఆమె మాట్లాడు తూ ఆలూరు నియోజక వర్గం అన్ని విధాలుగా వెనుకబడి ఉందని, ఇలాంటి నియోజకవ ర్గంలో సమస్యలు ఎన్నో ఉన్నాయని, సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి నాయకులంతా తోడ్పాటున అందించాలని కోరారు. అంతేకాకుండా ఎన్నో ఏళ్లుగా ఏపీ రాష్ట్రంలోని వాల్మీకులు తమను ఎస్టీ జాబితాలో చేర్చాలని పోరాటాలు సైతం చేస్తున్నారని వారి పోరాటాలకు స్పందించి, వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుటకు ఏకగ్రీవంగా తీర్మానం చేయించి వాల్మీకుల అభ్యున్నతికి పాటుపడాలని, ఈ విషయాన్ని పార్టీ పెద్దలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. అలాగే కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఇందుకు నిదర్శనంగా పెంచిన పించను, ఉచిత సిలిండర్ల పంపిణీ, మరియు రాబోయే కాలంలో కూటమి ప్రభుత్వం తీసుకున్న సంక్షేమ పథకాలైన తల్లికి వందనం, మరియు రైతుల పథకాలు నిదర్శనంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవనకొండ మాజీ ఎంపీపీ రామచంద్ర నాయుడు మరియు ఇతర నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

### పాల్గొన్న జనసేన నాయకులు మారచు గురు బాబు

**నంద్యాల మే 22 సూర్య న్యూస్ :** పట్టణంలో హిందూ సురక్ష సేవా సమితి ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి శోభాయాత్ర నిర్వహించారు, ఈ సందర్భంగాహిందువుల జన





సందోహం నడుమ సూగురు ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం పల్లకి లో సీత రామ లక్ష్మణుల ఆంజనేయ స్వామి ప్రతిమల ఊరేగింపుతో హనుమాన్ శోభాయాత్ర అంగరంగ వైభవంగా సాగింది. కాసాయి జెండాల చేత భూని రామలక్ష్మణ జానకి జై బోలో హనుమాన్ కి అనే నినాదాలతో ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర సాగింది. జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ అనే నామ స్మరణంతో ప్రధాన వీధి హనుమాన్ శోభాయాత్ర సాగించారు టేక్కె మార్కెట్ నుండి శ్రీనివాస్ సెంటర్, కల్పనా సెంటర్ , ఆంజనేయ స్వామి దేవాలయం వరకు హనుమాన్ శోభయాత్ర సాగింది, హిందువులు ఎంతో ఉత్సాహంగా హనుమాన్ శోభ యాత్రలో పాల్గొని విజయవంతం చేశారు, ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున హిందూ సంఘాల నాయకులు, నంద్యాల పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జంక్షన్ లో ఘనంగా జరిగిన

# హనుమజ్జయంతి మహోత్సవాలు

**ఏలూరు /హనుమాన్ జంక్షన్ మే 22సూర్య న్యూస్ :** హనుమాన్ జంక్షన్ లోని ప్రసిద్ధ శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానం వద్ద 24 వ హనుమజ్జయంతి మహోత్సవాలు



వైభవంగా నిర్వహించారు. తెల్లవారు ఝాము నుండి భక్తులు అత్యధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. రెండు జిల్లాల పోలీస్ యంత్రాంగం బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులకు ప్రత్యేకంగా తయారు చేసిన ప్రసాదాన్ని పంచిపెట్టారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఏలూరు ఎమ్మెల్యే బడేటి ,దెందులూరు మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ గారపాటి రామ సీత,జిల్లా పరిషత్ చైర్మన్ ఘంటా పద్మశ్రీ, తో పాటు అనేకమంది ప్రముఖులు స్వామి వారిని దర్శించుకున్నారు. దేవాలయ ఇఓ పితాని తారకేస్వరరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. గ్రామోత్సవాన్ని చింతమనేని ప్రభాకర్ ప్రారంభించారు. కాగా దేవస్థానం వద్ద ఉంచిన పవిత్రమైన లడ్డూలను భక్తులు పోటీపడి దక్కించుకున్నారు. 25 కిలోల లడ్డూను మేకా సత్యన్నారాయణ 20,500 రూపాయలకు వేలంపాట లో దక్కించుకున్నారు. అలాగే 18 కిలోల లడ్డూను వేమూరి శ్రీనివాసరావు 10,000 రూపాయలకు పాడుకున్నారు. 14 కిలోల లడ్డూను చండి శివు 21,000 వేల రూపాయల కు వేలం పాట లో దక్కించుకొన్నారు.

# పలు ఆలయల వద్ద జరిగిన హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కంబాల

### హనుమాన్ జయంతి వేడుకలకు 5,000 రూపాయలు విరాళం

**తూర్పుగోదావరి /గోకవరం మే22సూర్య న్యూస్:** విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాస రావు, పద్మావతి దేవి దంపతులు ఆధ్వర్యంలో గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద హనుమాన్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. అర్చకులు







డాక్టర్ వల్లూరి జగన్నాధరావు శర్మ, కంబాల శ్రీనివాసరావు దంపతులచే రాముని, హనుమాన్ పూజ ఎంతో వైభవంగా నిర్వహించారు. అలాగే మండలంలోని వీర్లంకపల్లి గ్రామంలోని నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ వద్ద జరిగిన హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికి, పూలమాలతో సత్కరించారు. గతంలో ఈ ఆలయ నిర్మాణానికి రెండు లక్షల రూపాయల విరాళాన్ని కంబాల శ్రీనివాసరావు అందజేశారు. అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని, అన్న సమారాధనకు 5,000 రూపాయలు విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం అచ్యుతాపురం గ్రామంలోని అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కోరుకొండలోని దేవుని కోనేరు వద్ద ఉన్న అభయ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద జరిగిన హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొని, స్వామి వారిని దర్శించుకుని, హనుమాన్ జయంతి వేడుకలకు 5,000 రూపాయలు విరాళం అందజేశారు. అనంతరం కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామంలోని పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం వద్ద జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో గోకవరం మండలం బీజేపీ అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు బత్తుల నానాజీ, దాసరి ధర్మ రాజు, రావిపాటి గోవింద్, బత్తిన వీరాంజనేయులు, పచ్చారి నరసింహమూర్తి, చింతల కన్నారావు, పసల గణేష్, పలకశెట్టి శ్రీనివాస రావు, నాగ రమేష్, వీరాంజలి, పద్దా రాజు, కరణం కోటేశ్వరరావు, కర్రీ పురుషోత్తం, ఆయా ఆలయ కమిటీ సభ్యులు తదితరులు. పాల్గొన్నారు.

సూర్య
శుక్రవారం 23 మే, 2025

# ఘనంగా టీడీపీ కాకినాడ జిల్లా మహానాడు


**ఆకట్టుకున్న పలువురి ప్రసంగాలు..కార్యకర్తలకు ఆర్థిక భరోసా కల్పించాలి**

**10 లక్షల కోట్ల అప్పుకి వడ్డీలు కడుతున్నాం**

**కాకినాడ మే 22సూర్య న్యూస్:** టీడీపీ నిర్వహించిన కాకినాడ జిల్లా మహానాడు – 2025 విజయవంతం అయింది. ఈ మహానాడులో పలువురు నాయకులు చేసిన ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. గురువారం కాకినాడలోని గోదావరి కళాక్షేత్రంలో నిర్వహించిన కాకినాడ జిల్లా టీడీపీ – 2025 మహానాడును ముందుగా టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ సీఎం ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి పహల్గాం ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన పౌరులకు ఘన నివాళి అర్పించారు. అలాగే టీడీపీ జెండా మోసి అశువులు బాసిన కార్యకర్తలకు, దేశ రక్షణలో ప్రాణాలు కోల్పోయిన సైనికులకు కొంత సేపు మౌనం పాటించారు. మహానాడు కార్యక్రమానికి జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించగా ఎమ్మెల్యేలు జ్యోతుల వెంకట అప్పారావు (నెహ్రూ), వరుపుల సత్యప్రభ, వన మాడి వెంకటేశ్వరరావు (కొండ బాబు), నిమ్మకాయలు చినరాజప్పల తో పాటు ఇన్చార్జిలు, ప్రముఖులుగా వ్యవహరిస్తున్న వారు ఆయా నియోజవర్గంలలో ఉన్న సమస్యలను లేవనెత్తారు. వారిలో ముఖ్యంగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేసిన ప్రసంగం కార్యకర్తలను ఆకట్టుకుంది. రాజకీయం తీర్మానంపై మాట్లాడారు. కార్యకర్తలకు ప్రజలు నుండి దోచుకోకుండా వారికి ఆర్థిక స్థితి కల్పించి ఆదుకోవాలన్నారు. అలాగే కాకినాడ జిల్లాలో తెలుగుదేశం పరిస్థితి బాగోలేదని పదవులు ఒకే పార్టీకి కట్టబెట్టడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. మిత్రధర్మం పాటిస్తూనే టీడీపీ కార్యకర్తలకు నిష్పత్తిగా న్యాయం చేయాలని నెహ్రూ సూచించారు. కాకినాడ జిల్లాలో గతంలో జిల్లాలో 21 మంది ఎమ్మెల్యేలు ఉండేవారని తామంతా సమిష్టి నిర్ణయాలను తీసుకొని రాష్ట్రస్థాయిలో తెలియజేసే వారన్నారు. అందుకు దానికి ప్రతిస్పందన వచ్చి జిల్లా అభివృద్ధికి బాసటగా ఉండేదన్నారు. ప్రస్తుతం ఉన్న కాకినాడ జిల్లాలోని ఏడుగురు ఎమ్మెల్యేల మధ్య సమన్వయం కొరవడిందని జిల్లాపై అభివృద్ధి నిమిత్తం కూర్చొని చర్చించుకున్న సంఘటన లేదన్నారు. కాకినాడలో సెజ్ను 30 ఏళ్ల క్రితం ఏర్పాటు చేశారని అందులో ఎటువంటి పరిశ్రమలు రాకపోవడంతో యువత, నిరుద్యోగులు నిరాశలో ఉన్నారన్నారు. కడపలో నిర్వహించే రాష్ట్ర మహానాడు తర్వాత అయినా తామంతా జిల్లా అభివృద్ధిపై సమీక్షించేందుకు నిర్ణయం తీసుకుంటామన్నారు. గతంలో సీనియర్ నాయకుడు యనమల రామకృష్ణుడు సమస్య వస్తే తమ అభిప్రాయాలు తెలుసుకొని చర్చించేవారని ఇప్పుడు అవకాశం లేకపోవడం పట్ల జిల్లాలో జిల్లా అభివృద్ధి కుంటుపడిందని చెప్పారు. కార్యకర్తలకు ఆర్థిక భరోసా కల్పించి వారి ఎదుగుదలకు ప్రోత్సహించాలని నెహ్రూ అభిలాషించారు.ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ శాఖ మంత్రి పి నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను గత సీఎం జగన్ తన అవివేకతనంతో నాశనం చేసి రాష్ట్రాన్ని అధోగది పాలు చేశారన్నారు. 10 లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచారన్నారు. వాటికి ప్రజల నుంచి వచ్చిన పన్నులను వడ్డీలుగా చెల్లిస్తున్నామన్నారు. దేశంలో అందరికంటే ఎక్కువగా 32 వేల కోట్లు రూపాయలు పింఛన్లకు ఇస్తున్నామని వచ్చే నెల నుంచి తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను ప్రారంభిస్తున్నామని చెప్పారు. అలాగే ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెస్ఎంఇ పరిశ్రమలను ఏర్పాటు చేసి ఉపాధి కల్పించుతున్నట్లు చెప్పారు. 2047కి దేశంలో మన రాష్ట్రం అభివృద్ధిలోఅగ్రభాగంలో నిలిపేందుకు సీఎం చంద్రబాబు ప్రణాళిక రూపొందించారన్నారు. తెలుగుదేశం కార్యకర్తను గౌరవించి వారి ఉన్నతికి ప్రోత్సహించే పార్టీగా అభివర్ణించారు. గత సీఎం జగన్ అన్ని వ్యవస్థలను నాశనం చేశారని ప్రస్తుతం రాష్ట్ర పరిస్థితిని చంద్రబాబు చక్కబెడుతున్నారని చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, నాయకులు చిక్కాల రామచంద్రరావు, ఎస్వీఎస్ఎన్ వర్మ, పిల్లి సత్తిబాబు, వాసిరెడ్డి ఏసుదాసు, కటకంశెట్టి బాబి, మహాసేన రాజేష్, తోట నవీన్, సుర్ల లోవరాజు, తుమ్మల సునీత, వేటుకూరి నాగమణి, వనమాడి మోహన్ వర్మ, ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహన్రావు, పెంకే శ్రీనివాస్ బాబా, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఎన్టీఆర్తో కలిసి పని చేసిన సీనియర్ నాయకులు చిక్కాల రామచంద్రరావు, నిమ్మకాయల చినరాజప్ప, జ్యోతుల నెహ్రూలను ఘనంగా సన్మానించారు.










## ప్రజల నుంచి వినతులు స్వీకరించిన
# ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**జూన్ 10 వ తేదీన నంద్యాల లో దివ్యాంగుల కోసం మెడికల్ క్యాంప్**

**నంద్యాల మే 22సూర్య న్యూస్ :** దివ్యాంగుల కోసం జూన్ 10 వ తేదీన నంద్యాల పట్టణంలో ఆధునిక కృత్రిమ పరికరాలు అమర్చే మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు. పట్టణం బొమ్మలసత్రంలోని ఎంపీ కార్యాలయం ఆవరణలో గురువారం నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రజల నుంచి వినతి పత్రాలు తీసుకున్నారు. తమ సమస్యలకు ప్రభుత్వ అధికారుల ద్వారా పరిస్కారం చూపాలని వందలాది మంది అర్జీ దారులు ఎంపీ ఆఫీస్ కు క్యూ కట్టారు. పోలీసు, రెవిన్యూ, తదితర శాఖల ద్వారా తమ అర్జీలకు పరిస్కారం చూపాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ని కోరుతూ వినతి పత్రాలు అందించారు. కొన్ని సమస్యలు ఆయా శాఖల అధికారుల దృష్టికి ఎంపీ ఫోన్ ద్వారా తీసుకెళ్లి అక్కడికక్కడే పరిష్కారం చూపారు. మరి కొన్ని వినతులు అధికారుల ద్వారా దశల వారిగా పరిస్కారం చూపుతానని ఎంపీ బైరెడ్డి శబరి హామీ ఇచ్చారు. మాజీ సైనికులు, వారి పిల్లల చదువుల కోసం కృషి చేస్తానని, దివ్యాంగులకు వారికీ అవసరమైన పరికరాలు ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందిస్తామని ఎంపీ శబరి హామీ ఇచ్చారు.సీనియర్ పాత్రికేయుడు ఎస్ ఆర్ షరీఫ్ కు ఒక కాలు తొలగించడంతో తమకు సహకరించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ని కోరడంతో మీకు తాను అండగా ఉంటూ మీకు ఆధునిక కృతిమ కాలు ఏర్పాటు చేయించి, మూడు కాళ్ళ బ్యాటరీ స్కూటర్ కూడా ఇప్పిస్తానని షరీఫ్ కు ఎంపీ శబరి హామీ ఇచ్చారు.





# బస్టాండ్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి

**బస్టాండ్ లో ప్రయాణీకులకు తాగునీటి వసతి ఏర్పాటు చేయాలి**

**రెండు ప్లాట్ ఫామ్ లకు ఒక మినరల్ వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయండి**

**టాయిలెట్ లను శుభ్రంగా ఉంచాలి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు మే 22సూర్య న్యూస్:** బస్టాండ్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఏపీఎస్ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ను ఆదేశించారు.గురువారం సాయంకాలం స్థానిక ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ లో ఉన్నటువంటి మౌలిక సదుపాయాలను, పార్కింగ్ ను, హోటల్ లను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఎంట్రన్స్ వద్ద ఉన్న హోటల్ కి వచ్చినవారు వాహనాలను ఎలా పడితే అలా పార్కింగ్ చేయకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం ను ఆదేశించారు.. బస్టాండ్ పరిసరాలలో పరిశుభ్రత లేదని, పారిశుధ్యం మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్టేషన్ మేనేజర్ ను ఆదేశించారు.. బస్టాండ్ లో ఉన్నటువంటి ప్లాట్ఫామ్ లను పరిశీలిస్తూ అక్కడే ఉన్న ప్రయాణికురాలుతో మాట్లాడుతూ మీరు ఎక్కడికి వెళ్లాలని ప్రశ్నించగా?? నంద్యాల కి వెళ్లాలని సమాధానం ఇస్తూ తనకి నంద్యాల వెళ్లే బస్సు ఏ ప్లాట్ ఫామ్ లో ఉంటుందని తెలియదని కలెక్టర్ కి వివరించారు.. చదువురాని ప్రయాణికుల కొరకు వారు వెళ్లాల్సిన బస్సు ఏ ప్లాట్ ఫామ్ లో ఉందని తెలియజేసే విధంగా ఒక మార్గదర్శకుని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టిసి ఆర్ఎం ను ఆదేశించారు.. అదే విధంగా సైనేజ్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. బస్టాండ్ లో ఉన్న డ్రింకింగ్ వాటర్ మరియు కూల్ డ్రింక్ షాపులను సందర్శిస్తూ వాటర్ బాటిల్ పేరు కిన్లి కాకుండా కిన్స్ లీ ఉందని, వాటికి ఐఎస్ఐ మార్క్ ఉందా ? లేదా?? అనే విషయాలను వెరిఫై చేయాలని, ఒరిజినల్ లేదా డూప్లికేటా అని పరిశీలించాలని కలెక్టర్ కర్నూలు ఆర్డీవో , అర్బన్ తహసిల్దార్ లను ఆదేశించారు. ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అందుకు అవసరమైన నోట్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ కు ఇవ్వాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం ను ఆదేశించారు. బస్టాండ్లో ఉన్న టాయిలెట్ లను పరిశీలిస్తూ, పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దుర్వాసన రాకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లడంతో పాటు ఫినాప్తలిన్ బాల్స్ ఉంచాలని, అదే విధంగా ఇండియన్, వెస్టర్న్ కమోడ్ లు కొత్తవి ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం ను ఆదేశించారు.ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసే విధంగా కర్నూల్ మున్సిపల్ కమిషనర్ ద్వారా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం ను ఆదేశించారు.ప్రయాణికులకు త్రాగునీటి ఇబ్బంది లేకుండా రెండు ప్లాట్ ఫామ్ లకు కలిపి ఒక మినరల్ వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం ను ఆదేశించారు.బస్టాండ్ లో ఉన్న ఉచిత మినరల్ వాటర్ ఛాంబర్ ను పరిశీలిస్తూ ఈ విధంగా అపరిశుభ్రతగా ఉంటే ఏ ప్రయాణికుడూ నీళ్లు తాగరని, కనీసం ట్యాప్ లు కూడా సరిగ్గా లేవని, వీటిని సరైన రీతిలో మైంటైన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం ను, ఈఈ ని ఆదేశించారు.బస్టాండ్ ప్లాట్ ఫామ్ లో పైకప్పు పెచ్చులు ఊడడం గమనించిన కలెక్టర్ వాటిని వెంటనే మరమ్మతులు చేయించాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఈఈ ని ఆదేశించారు.









**జనసేన పార్టీ ఆఫీస్‌లో పలు అర్జీలను**
# స్వీకరించిన ఎమ్మెల్యే బత్తుల



**తూర్పుగోదావరి /కోరుకొండ మే 22సూర్య న్యూస్:** రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ కోరుకొండ జనసేన పార్టీ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి అందుబాటులో ఉండి, నియోజకవర్గంలోని 3 మండలాల నుండి వచ్చిన ప్రజల నుండి పలు అర్జీలను స్వీకరించి కొన్నిటిని పరిష్కరించడం మరికొన్ని అర్జీలను సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని తెలియజేశారు.

# నాగార్జునసాగర్ కుడి కాలువకు నీటి విడుదల



**మాచర్ల మే 22 సూర్య న్యూస్ :** నాగార్జునసాగర్ కుడి కాలువ ద్వారా త్రాగునీటి అవసరాల నిమిత్తం అధికారులు గురువారం నీటిని విడుదల చేశారు.కృష్ణానది యాజమాన్య బోర్డు అదేశాల మేరకు కుడి కాలువ అధికారులు మొదటిగా కుడికాలువ 2, 3 వ గేట్ల ద్వారా 5,500 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. మొత్తం 4 టీఎంసీల నీటిని రోజుకు 5,500 క్యూసెక్కుల చొప్పున సుమారు 10 రోజుల పాటు విడుదల చేయనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు.కుడి కాలువ పరిధిలోని చెరువులను, కుంటలను నింపుకొని తాగునీటి అవసరాలకు వాడుకోవాలని అధికారులు సూచించారు.

# మేయర్ తో కుమ్మకు రాజకీయం..!

**వైసిపి నాయకులతో వ్యాపారాలు..!**

**నమ్ముకున్న కార్యకర్తలను కాదని వైసీపీకి పనులు**

**నెలరోజులు వేచి చూస్తాం...లేదంటే రంగంలోకి దిగుతాం.**

**పులి బిజెపిలోకి పోయిన బిడ్డ టిడిపిలో ఉంటూ పార్టీకి ద్రోహం చేస్తోంది**

**మహానాడులో మంత్రి టీజీ భరత్ పై కేఈ ప్రభాకర్ ఫైర్**

**కర్నూలు మే 22సూర్య న్యూస్ :** రాయలసీమ పులి టీజీ వెంకటేష్ బిజెపి లోకి వెళ్లిన బిడ్డ టిడిపిలో ఉండి పార్టీకి వెన్నుపోటు పొడుస్తోందని మాజీ మంత్రికి కెఇ .ప్రభాకర్ ధ్వజమెత్తారు.గురువారం కర్నూలు నగర శివారులోని కమ్మ సంఘం కళ్యాణ మండపంలో నిర్వహించిన జిల్లా మహానాడు కార్యక్రమంలో మంత్రి టీజీ భరత్ ను టార్గెట్ చేస్తూ మాజీ మంత్రి కేఈ ప్రభాకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంత్రి టీజీ భరత్ మేయర్ తో లోపాయికారి ఒప్పందంతో రాజకీయాలు చేస్తున్నాడని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో మేయర్లపై అవిశ్వాస తీర్మానాలు పెట్టి తొలగిస్తుంటే.. కర్నూల్లో మాత్రం మేయర్ తో కుమ్మక్కై వాటాలు పంచుకుంటున్నారని మండిపడ్డారు. పార్టీని నమ్ముకున్న కార్యకర్తలను కాదని వైసీపీలో నుంచి వచ్చిన వారికే పదవులు, కాంట్రాక్టు పనులు దక్కుతున్నాయని ఆరోపించారు. గత వారంలో జిల్లా కేంద్రంలో పర్యటనకు వచ్చిన సీఎం చంద్రబాబు కూడా ఇదే విషయాన్ని మంత్రి వద్ద ప్రస్తావించిన అప్పటికి చలనం లేకపోవడం జిల్లా నాయకుల్లో చర్చకు దారి తీసింది అన్నారు. పైగా వైసిపి నాయకులతో వ్యాపార లావాదేవీలు చేస్తూ పార్టీని నమ్ముకున్న నాయకులు, కార్యకర్తలకు ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు. మేయర్ విషయంలో విషయంలో నెల రోజులు గడువు ఇస్తాము.. మంత్రి తీరులో మార్పు రాకపోతే ప్రత్యక్ష కారణ చరణకు దిగుతామని హెచ్చరించారు. మీరు విషయంలో అవసరమైతే జిల్లాలోని పార్టీ నాయకులందరిని పిలిస్తే ఇదే విషయంపై మంత్రి ఇంటి వద్ద లేదా మౌర్య ఇన్ హోటల్ వద్ద కానీ ఎక్కడైనా మాట్లాడేందుకు సిద్ధంగా ఉన్నామని.. మంత్రి టిజి భరత్ ఆలోచించుకొని ఈ విషయంపై స్పందించని పక్షంలో సీఎం చంద్రబాబు చంద్రబాబు వద్దే తేల్చుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. పాణ్యం నియోజకవర్గానికి సంబంధించి 18 వార్డులు నగరపాలక సంస్థలో ఉన్నాయని ఇదే విషయంపై పాణ్యం ఎమ్మెల్యే కూడా చొరవ తీసుకొని తమతో కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో మహానాడు కార్యక్రమాలు జరుగుతుంటే మంత్రి కనీసం కార్యక్రమానికి హాజరు కాకపోవడం పైగా కర్నూల్ నియోజకవర్గం పంపకపోవడం పై పలువురు నాయకులు చర్చించుకోవడం కనిపించింది. జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి కల్పించుకొని కర్నూలు నియోజకవర్గానికి సంబంధించి కొన్ని సమస్యలు తీర్మానంలో పొందుపరుస్తున్నామని కవర్ చేసే ప్రయత్నం చేశారు. మరోవైపు మంత్రి టీజీ భరత్ తీరుపై జిల్లాలోని ఎమ్మెల్యేలు పలువురు సీనియర్ నాయకులు అసంతృప్తిగా ఉన్నట్లు మహానాడు జరిగిన తీరును బట్టి స్పష్టమైతుంది.



# ప్రజాభిప్రాయ సేకరణలోని లోపాలను సరిదిద్దండి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల మే 22 సూర్య న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పౌర సేవలు, సంక్షేమ పథకాలపై ప్రజా అభిప్రాయ సేకరణలో లోపాలను సరిదిద్దాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మండల స్థాయి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ప్రజా అభిప్రాయ సేకరణపై ఎంపిడిఓలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, స్పెషల్ ఆఫీసర్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పౌర సేవలు, సంక్షేమ పథకాలపై ప్రజా అభిప్రాయ సేకరణలో లోపాలను మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల నుండి వాట్సాప్, ఐవిఆర్ఎస్, క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజా అభిప్రాయాలను సేకరించడం జరుగుతోందన్నారు. అందులో జిల్లాలో ఉన్న దేవాలయాల్లో ప్రజలకు కల్పిస్తున్న సదుపాయాలు, ప్రసాద నాణ్యతపై ప్రజా అభిప్రాయ సేకరణ సంతృప్తికరంగా ఉందని కేవలం దైవ దర్శనం విషయంలో అసంతృప్తిగా ఉన్నట్లు ప్రజలు అభిప్రాయం వెల్లిబుచ్చారన్నారు. అదే విధంగా ఆర్టీసీకి సంబంధించి జిల్లాలో ఏడు డిపోలు, 13 బస్టాండ్లు ఉన్నాయని సంబంధిత ఆర్టీసీ ప్రాంగణాలలో పరిశుభ్రత, ప్రయాణికులకు సరిపడా మరుగుదొడ్లు, బస్సులు సరైన సమయానికి బయలుదేరుతున్నాయా ? అదేవిధంగా గమ్యానికి సరైన సమయానికి చేరుకుంటున్నాయా ? అన్న విషయాలపై ప్రభుత్వం ఆరా తీస్తుందని ఈ మేరకు సంబంధిత డిపో మేనేజర్లు, ఆర్టీసీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఏర్పాట్లు చేయాలన్నారు. నంద్యాల జిల్లా కేంద్రం నుండి ప్రతిరోజు 19వేల మంది ప్రయాణికులు ప్రయాణం చేస్తుంటారని బస్టాండ్లో సరిపడా టాయిలెట్స్, త్రాగునీటి వసతి కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఆర్ఎం ను కలెక్టర్ ఆదేశించారు.అలాగే ఇంటింటి చెత్త సేకరణ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపిడిఓలు, ఈఓఆర్డీలు, మున్సిపల్ కమీషనర్లు, డిపిఓలను కలెక్టర్ ఆదేశించారు. అలాగే దీపం పథకం క్రింద ఇంటింటికి చేరవే గ్యాస్ సిలిండర్లు ప్రభుత్వం నిర్దేశించిన ధరకే ఇస్తున్నారా లేక ? డెలివరీ బాయ్స్ అధికం గా వసూలు వస్తువులు చేస్తున్నారా ? తదితర అంశాలపై పర్యవేక్షించాలని పౌరసరఫరాల అధికారిని కలెక్టర్ ఆదేశించారు.

